95 న్యూస్ పేపర్
95 NEWS ప్రతిక్షణం ప్రజాక్షేమం కోసం
ఎలక్ట్రానిక్ మీడియా
తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్
ఎడిటర్ :ఎస్ కె. సిరాజుల్
సంపుటి 01 సంచిక 314
ఆదివారం,22-12- 2024 పేజీలు:8 వెల 2రూ.




# అలాంటి ఘటనలు జరిగితే సినిమాలకు ప్రత్యేక రాయితీలు ఉండవు: సీఎం రేవంత్


## ప్రజల ప్రాణాలు పోయే ఘటనలు జరుగుతాయంటే, తాను సీఎంగా ఉన్నంత కాలం ప్రత్యేక రాయితీలు కల్పించబోనని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా సంచలన ప్రకటన చేశారు.
- ప్రజల ప్రాణాలు పోయే ఘటనలు జరుగుతాయంటే సినీ పరిశ్రమకు ప్రత్యేక రాయితీలు కల్పించనని స్పష్టం చేశారు.
- ప్రజలను ఇబ్బంది పెట్టిన ఎవరినీ ప్రభుత్వం వదిలి పెట్టదని హెచ్చరించారు.

సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ఒక మహిళ మృతి చెందగా, బాలుడు తీవ్రంగా గాయపడి కోమాలో ఉన్నాడు. అసలు ఏం జరిగిందో ప్రభుత్వం ప్రకటన చేయాలని ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీ కోరారు. ఈ అంశంపై సీఎం స్పందించి ప్రకటన చేశారు. తాజా పరిస్థితులపై ప్రతిపక్షాల విమర్శలు, సినిమా పరిశ్రమ వ్యవహారశైలిపైనా మాట్లాడారు.

"సంధ్య థియేటర్ ఘటన విషయంలో పోలీసులు వారి విధి నిర్వహణను సక్రమంగానే నిర్వహించారు. ఎప్పుడైతే అల్లు అర్జున్‌ను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారో రాజకీయ పార్టీలు, కొందరు వ్యక్తులు పైశాచికంగా, నీచంగా నన్ను తిడుతూ పోస్టులు పెట్టారు. సినిమా చూడటానికి వెళ్లిన కుటుంబంలో మహిళ చనిపోతే, 11వ రోజు వరకూ హీరో, ప్రొడ్యూసర్ ఎవరూ వారిని పరామర్శించలేదు. కనీసం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడి దగ్గరికి కూడా పోలేదు. ఇది ఏ రకమైన మానవత్వం. ఇలా వ్యవహరించిన వారిని పోలీసులు తమ విధి నిర్వహణలో భాగంగా పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఉద్యమాలు చేశామని చెప్పుకొనే వాళ్లు, పదేళ్లు మంత్రిగా చేసిన వ్యక్తులు సోషల్‌మీడియాలో అడ్డగోలుగా పోస్టులు పెట్టారు. ఉద్యమాల సమయంలో సినిమా షూటింగ్‌లు జరగొద్దని వీళ్లంతా దాడులు చేయలేదా?

2లో




## రైతుబంధులో కోతలు విధిస్తామని మేం చెప్పలేదు: మంత్రి తుమ్మల

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.
- శాసనసభలో ఆయన మాట్లాడారు.
- "మేం ఇచ్చిన నోట్‌లో రైతు భరోసాపై ఏమీ చెప్పలేదు.

గత ప్రభుత్వంలో జరిగిన విధివిధానాలే సభ ముందు ఉంచాం. భారాస ఏది చెబితే.. అది అమలు చేయాలనే ఆలోచన వారికి ఉంది. ఏ పంటకు ఎంత ఇస్తామనేది ఇంకా నిర్ణయించలేదు. సభలో సభ్యుల సూచనల తర్వాతే నిర్ణయిస్తాం.
పత్తి, చెరకుకు ఏం చేయాలనేది సభ్యులు చెబితే.. చర్చించి నిర్ణయం తీసుకుంటాం. రైతుబంధులో కోతలు విధిస్తామని మేం చెప్పలేదు. ప్రజలు, సభ్యుల అభిప్రాయం ప్రకారం విధివిధానాలు నిర్ణయిస్తాం" అని తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు



2లో

## 24 గంటల విద్యుత్ ఇస్తున్నట్లు నిరూపిస్తే మేమంతా రాజీనామా చేస్తాం: కేటీఆర్



- సాగు విస్తీర్ణం పెరగాలనే ఉద్దేశంతోనే రైతుబంధు ఇచ్చామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.
- శాసనసభలో ఆయన మాట్లాడారు. "2019-20లో సాగు విస్తీర్ణం 141 లక్షల ఎకరాలుంది.
- 2020-21లో సాగు విస్తీర్ణం 204 లక్షల ఎకరాలని నివేదికలో చెప్పారు.

2లో

# భారాస పాలనలో కూలిపోయే ప్రాజెక్టులు కట్టారు: మంత్రి కోమటిరెడ్డి

- భారాస హయాంలో గరిష్ఠంగా 14 గంటల కరెంట్ మాత్రమే వచ్చేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విమర్శించారు.
- ఒక సబ్‌స్టేషన్‌లో లాగ్ బుక్ పరిశీలిస్తే ఈ విషయం తెలిసిందని చెప్పారు.
- ఆ 14 గంటల్లోనూ ఐదారు సార్లు కోతలుండేవని విద్యుత్ సిబ్బంది చెప్పేవారన్నారు.
- శాసనసభలో ఆయన మాట్లాడారు. "భారాస 24 గంటల విద్యుత్ సరఫరా చేయలేదు.. ఆధారాలు పంపిస్తాం.
- నల్గొండ జిల్లాలో ఆ పార్టీ హయాంలో కొత్తగా ఒక ఎకరా సాగులోకి వచ్చినా.. నేను రాజీనామా చేస్తా.




ఉచిత విద్యుత్ అందించింది కాంగ్రెస్.. దాని పేటెంట్ హక్కు కాంగ్రెస్‌దే. భారాస పాలనలో నీళ్లు, విద్యుత్.. ఏమీ ఇవ్వలేదు. వాళ్ల పాలనలో కూలిపోయే ప్రాజెక్టులు కట్టారు. మిషన్ భగీరథ ద్వారా కుళాయి నీళ్లు వచ్చాయని ప్రజలు చెబితే.. మరో సారి ఓట్లు అడగం. మిషన్ భగీరథలో రూ.50 వేలకోట్లు తినేశారు" అని కోమటిరెడ్డి ఆరోపించారు.

(%uవశ్రీఖఅస్త్రుఞఖ అవఎం)
మంత్రి ఆరోపణలను భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ఖండించారు. "మిషన్ భగీరథకు అయిన ఖర్చు రూ.28 వేల కోట్లు. రూ.50 వేల కోట్లు తిన్నారని మంత్రి కోమటిరెడ్డి ఎలా మాట్లాడతారు? మంత్రి వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలి. కాళేశ్వరం ద్వారా నల్గొండ జిల్లాలో 2 లక్షల ఎకరాలకు నీళ్లు అందించాం. నల్గొండలో వైద్య కళాశాల పెట్టింది కేసీఆర్. ఉమ్మడి నల్గొండలో యాదాద్రి పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశాం" అని హరీశ్ రావు అన్నారు.

2లో

## పటాన్‌చెరు పరిధిలో భారీగా డ్రగ్స్ పట్టివేత

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పరిధిలో భారీగా డ్రగ్స్‌ను పోలీసులు పట్టుకున్నారు.



- పటాన్‌చెరు అర్బన్: సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పరిధిలో భారీగా డ్రగ్స్‌ను పోలీసులు పట్టుకున్నారు.
- కిలో ఎండీఎంఏ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.
- దీని విలువ సుమారు రూ.కోటి ఉంటుందని పోలీసులు తెలిపారు.

ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. పోలీసులు, యాంటీ నార్కోటిక్స్ పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టారు.

2లో

## మిఠాయిల దుకాణంలోకి దూసుకెళ్లిన డీసీఎం.. ముగ్గురి మృతి




దేవరకొండ: మిఠాయిల దుకాణంలోకి డీసీఎం దూసుకెళ్లిన ఘటనలో ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటన నల్గొండ జిల్లా దేవరకొండ పట్టణ శివారు పెద్ద దర్గా వద్ద చోటు చేసుకుంది. మృతులను అబ్దుల్ ఖాదర్, హాజీ, నబీనగా గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మా ప్రభుత్వ హయాంలో ఈశాన్యంలో శాంతి: అమిత్ షా

- మోదీ పదేళ్ల పాలనలో దాదాపు 9వేల మంది మిలిటెంట్లు లొంగిపోయారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు.



2లో

## జమిలితో కొత్త ఎన్నికల వ్యవస్థ

దేశమంతా లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలనే పట్టుదలతో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎట్టకేలకు ఈ ప్రక్రియలో ఒక ముందడుగు వేసింది. డిసెంబర్ 17న జమిలి ఎన్నికలకు సంబంధించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు%-%2024, కేంద్రపాలిత చట్ట సవరణ బిల్లు%-%2024 అనే రెండు ముసాయిదా బిల్లులను లోక్‌సభలో కేంద్రప్రభుత్వం ప్రవేశ పెట్టింది. ప్రధాని మోదీ సూచన మేరకు ఈ బిల్లులను సంయుక్త పార్లమెంటరీ కమిటీకి నివేదించనున్నట్లు మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ స్పష్టం చేశారు. దీని ద్వారా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అన్ని భాగస్వామ్య పక్షాలకు అవకాశాలు కల్పించినట్టు అవుతుందనే భావన కేంద్ర ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. అందరూ ఊహించినట్లుగానే ఈ బిల్లులు రాజ్యాంగ మూల స్వరూపానికి భంగం కలిగించేలా ఉన్నాయంటూ ప్రతిపక్షాల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. ప్రభుత్వం మాత్రం ఈ ఆరోపణలను తోసిపుచ్చింది. ఇవి రాజ్యాంగ మూల స్వరూపానికి, సమాఖ్య వ్యవస్థకు ఎటువంటి భంగం కలిగించవని పేర్కొంది. ఈ సవరణల ద్వారా రాష్ట్రాల అధికారాలను తగ్గించడం లేదా లాగేసుకోవడం జరగదని స్పష్టం చేసింది. జమిలి ఎన్నికలు దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తాయని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పేర్కొన్నారు.

దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనపై జాతీయ స్థాయిలో చర్చ జరగాలి. రాజ్యాంగ సవరణలు కూడా చేయాలి కాబట్టి దీనిపై పార్లమెంట్‌లో కూడా పూర్తిస్థాయిలో చర్చ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒకేసారి ఎన్నికలు జరిగితే జాతీయ స్థాయిలో భావోద్వేగాలకు ప్రాధాన్యం ఉంటుంది కానీ, ప్రాంతీయ భావోద్వేగాలకు ప్రాధాన్యత ఉండదనే భయంతో ఈ జమిలి ఎన్నికల విధానాన్ని సహజంగానే కొన్ని పార్టీలు వ్యతిరేకిస్తాయి. అందులోనూ మన దేశంలో ఏ విధానం పైనైనా విభేదాలు తలెత్తగానే పార్టీలు ఆరోగ్యకరమైన చర్చను ప్రోత్సహించే బదులు త్వరపడి ఏకపక్ష నిర్ణయానికి వచ్చేస్తాయి. కీలకమైన అంశాలపై సామరస్య వాతావరణంలో చర్చ జరగడం చాలా అరుదవుతోంది. ప్రత్యర్థుల భావాలను సానుభూతితో అర్థం చేసుకునే ప్రయత్నం గానీ, తమ వాదనను సాక్ష్యాధారాలతో హేతుబద్ధంగా వివరించి ఎక్కువమందిని తమ మార్గం వైపు ఆకర్షింపజేసుకునే ప్రయత్నం గానీ మన సమాజంలో కొరవడుతున్నాయి.

దేశమంతా ఒకేసారి ఎన్నికలు అనేది మొత్తం దేశాన్ని ప్రభావితం చేసే అంశం కాబట్టి పార్లమెంట్‌లో పూర్తిస్థాయిలో చర్చ జరగాలి. కేవలం జమిలి ఎన్నికల నిర్వహణ ఆర్థిక భారాన్ని తగ్గించడం కోసమే అయితే అది వృథా ప్రయాసే అవుతుంది. ఈ విధానంపై ఇప్పుడు సర్వత్రా కనిపిస్తున్న ఆసక్తిని మన ఎన్నికల వ్యవస్థను మెరుగుపరిచే సదవకాశంగా వినియోగించుకోవడం అవసరం. ఎన్నికల సంస్కరణలు అనగానే నేర చరితులు, పార్టీల విరాళాలు, సంపన్న అభ్యర్థులు, నల్ల డబ్బుతో ప్రచారం, ఓట్ల కొనుగోలు తదితర అంశాలన్నీ ప్రస్తావనకు వస్తాయి. తరచి చూస్తే ఇవన్నీ ఒకే సంక్షోభానికి బహురూపాలు. ఒకే రోగానికున్న రకరకాల లక్షణాలు అని కూడా చెప్పుకోవచ్చు. నేతలు వ్యక్తిగతంగా అవినీతి చేసినా, పార్టీ గెలుపు కోసం చేసినా ప్రజలకు మాత్రం నష్టంలో తేడా ఏమీ ఉండదు. పోయేది ప్రజల సొమ్మే. మనం చేస్తున్న తప్పిదం ఏమిటంటే.. మనం కోరుకుంటున్న లక్ష్యాల్ని సాధించుకోవడానికి, తగిన వ్యవస్థల్ని నిర్మించుకోవడానికి కావలసిన సంస్కరణల కోసం ప్రయత్నించకపోవడం.

మన దేశంలో గత ఏడు దశాబ్దాలుగా ప్రజల సమస్యలు మరింత పెరిగాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాస్వామ్యం ముసుగులో మన దేశంలో జరిగే ఎన్నికలు... ఒక తంతు మాత్రమే అని మనమంతా ఒప్పుకోక తప్పదు. అటు నేతలు, ఇటు ప్రజలు చెరోదిక్కున సమస్యను పెంచి పోషిస్తూ సంక్షోభం దిశగా వెళ్తున్నారు తప్ప, ఈ విష వలయాన్ని ఛేదించే పరిష్కారాల మీద దృష్టి పెట్టడం లేదు. పేదరికంలో ఉన్నవారు ఈ రాజకీయం ఇంతే, అవినీతిపరులైన నేతల నుంచి దక్కిందే చాలు అన్నట్టు ఓటును వృథా చేస్తున్నారు. ఈ రాజకీయం కుళ్లిపోయింది, ఎవరో దైవదూతలు వస్తే తప్ప మార్పు తేవడం కుదరదు అనుకునే చాలామంది ఆలోచనాపరులు, మధ్యతరగతి వారు ఎన్నికల ప్రక్రియ పట్ల బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారు. అసలు ఈ వ్యవస్థే మంచిది కాదు, దీన్ని పూర్తిగా కూలదోసి మరో వ్యవస్థను తేవాలని మరికొందరు పిడివాదులు భావిస్తున్నారు. ప్రపంచంలో ఎక్కడా కూడా ఉన్న వ్యవస్థను పూర్తిగా కూలదోసి, దాంతో సంబంధం లేకుండా కొత్త వ్యవస్థ వచ్చి విజయవంతమైన దాఖలాలు లేవు. కాబట్టి గతంలో మన వ్యవస్థలోని మంచిని కొనసాగిస్తూ వినియోగించుకుంటూనే, నూతన వ్యవస్థల నిర్మాణం చేసుకోవాలి. అందుకే ఇప్పుడు ఉన్న ఎన్నికల వ్యవస్థని ప్రక్షాళన చేయాలి.

పరిస్థితులు మరింత దిగజారకుండా ఉండాలంటే ఇప్పుడైనా ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలూ కలిసి కొన్ని కఠిన నిర్ణయాలు, కొన్ని సంస్థాగత నిర్ణయాలు తీసుకోక తప్పదు. మొదటిది%-% సమర్థులు, నిజాయితీపరులైన అధికారులను ఎంపికచేసి, వారికి తగిన అధికారాలను, సిబ్బందిని ఇచ్చి వెన్నుతట్టి ప్రోత్సహించడం. రెండవది%-% నేరగాళ్ళను, ముఠా నాయకులను ఎన్నికలకు దూరంగా ఉంచడం. ఆత్మస్తుతి, పరనింద మాని అన్ని రాజకీయ పార్టీలూ ఇకనైనా పరిస్థితిని మార్చడానికి నడుం కట్టాలి. నాలుగు సీట్లు పోయినా ఫర్వాలేదు, మేం మాత్రం మా పద్ధతి మార్చుకుంటున్నాం అని ప్రజలకు ప్రత్యక్షంగా రుజువు చేయగలగాలి.

ఇదే సందర్భంలో ధన రాజకీయాలకు లభిస్తున్న తాత్కాలిక ఆదరణను జన రాజకీయంగా భ్రమింపజేయకుండా... సమర్థులు, నిజాయితీపరులు, ముఖ్యంగా యువత నాయకత్వం బాధ్యతల్ని అందుకోవాలి. వారు వీలున్నంతకాలం చేశాక తమ తర్వాతి తరానికి ఆ బాధ్యతల్ని బదిలీ చేసేలా రాజకీయ, పాలనా, ఎన్నికల వ్యవస్థల్ని మార్చే సంస్కరణల్ని తెచ్చుకోవడమే ప్రధాన

# బడిలో బంగ్లాదేశ్ పిల్లలుంటే చెప్పండి.. దిల్లీ స్కూళ్లకు సర్క్యులర్



దిల్లీ: పాఠశాలల్లో బంగ్లాదేశ్‌కు చెందిన పిల్లలుంటే.. తమ దృష్టికి తీసుకోవాలని దిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ అక్కడి పాఠశాలలకు సర్క్యులర్ జారీ చేసింది. బడులలో విద్యనభ్యసిస్తున్న అక్రమ వలసదారుల పిల్లలను గుర్తించాలని ఆదేశాలు జారీ చేసింది. వారికి జనన ధ్రువీకరణ పత్రాలు జారీ కాని విషయం నిర్ధరించుకోవాలని సూచించింది. దిల్లీలో నివసిస్తున్న అక్రమ వలసదారులను గుర్తించాలని ఇదివరకే లెఫ్టినెంట్ జనరల్ కార్యాలయం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడానికి సన్నద్ధమవుతున్న తరుణంలో అధికార ఆప్, భాజపా మధ్య వలసదారుల సమస్య అనే అంశం కీలకం కానుంది.

దిల్లీలోని వివిధ ప్రాంతాల్లో బంగ్లాదేశ్ అక్రమ వలసదారులు చేసిన ఆక్రమణలను వెంటనే తొలగించాలని అన్ని మున్సిపల్ జోన్‌లను కార్పొరేషన్ ఆదేశించింది. డిసెంబరు 31లోగా ఎంసీడీ డిప్యూటీ కమిషనర్ ద్వారా యాక్షన్ టేకప్ రిపోర్ట్‌ను సమర్పించాలని కోరింది. "దిల్లీలోని ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ ఇస్తున్నప్పుడు అక్రమ వలసదారులను గుర్తించడానికి విద్యా శాఖ తగిన చర్యలు తీసుకుంటోంది. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వలస వచ్చిన వారి పిల్లలను గుర్తించేందుకు డ్రైవ్‌లను చేపట్టాలని కోరాము" అని డిప్యూటీ కమిషనర్ పేర్కొన్నారు.

ఈ ఆదేశాలపై ఆమ్‌ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ స్పందిస్తూ అక్రమ వలసదారుల పేరుతో మున్సిపల్ కార్పొరేషన్ పూర్వాంచల్ నుంచి వలస వచ్చిన ప్రజలను అవమానపరుస్తోందని అన్నారు. భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వారిని రోహింగ్యా, బంగ్లాదేశీ చొరబాటుదారుల జాబితాలో చేర్చారని మండిపడ్డారు. ఈ ఆర్డర్ ద్వారా ఉత్తరప్రదేశ్, బిహార్ నుంచి వలస వచ్చిన పేదలను అగౌరవపరచాలని..వారి నివాసాలు, దుకాణాలను కూల్చాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పూర్వాంచలీలు తూర్పు ఉత్తర ప్రదేశ్, బిహార్ నుంచి దిల్లీకి వలస వచ్చారు. అక్కడి ఓటర్లలో దాదాపు 42 శాతం వారే ఉన్నారు. బురారీ, లక్ష్మీ నగర్, ద్వారక వంటి కీలక ప్రాంతాలతో సహా దిల్లీలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాలలో వీరి ప్రభావం అధికంగా ఉంది.

## ఎంవీఏకు షాక్.. పురపాలక ఎన్నికల్లో ఉద్ధవ్ పార్టీ ఒంటరిగానే పోటీ..!



ముంబయి: శివసేన (యూబీటీ) కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర రాజధాని ముంబయి పురపాలక ఎన్నికల్లో ఆ పార్టీ ఒంటరిగా పోటీ చేసే అవకాశం ఉందని సీనియర్ నేత సంజయ్ రౌత్ తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్, ఎన్సీపీ (శరద్ పవార్)లతో పొత్తు పెట్టుకునేది లేదంటూ సున్నితంగా చెప్పారు. దీనిపై త్వరలో తమ పార్టీ నిర్ణయం వెల్లడించనుందని అన్నారు.

"ముంబయి పురపాలక ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాలంటూ శివసేన (యూబీటీ) కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. పార్టీ అధినేత ఉద్ధవ్ ఠాక్రే వారితో త్వరలో సమావేశం కానున్నారు. అనంతరం తుది నిర్ణయాన్ని వెల్లడిస్తాం. అయితే.. దీన్నిబట్టి మహావికాస్ అఘాడీ (ఎంవీఏ) విచ్ఛిన్నమైనట్లు అర్థం చేసుకోవద్దు. గతంలో మేము భాజపాతో కలిసి ఉన్న సమయంలోనూ ఒంటరిగా పోటీ చేసిన సందర్భాలూ ఉన్నాయి" అని సంజయ్‌రౌత్ గుర్తు చేశారు. కాగా.. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి మెరుగైన పనితీరు కనబరిచినప్పటికీ.. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎంవీఏకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. 288 అసెంబ్లీ స్థానాలుండగా.. మహాయుతి కూటమి 230 సీట్లతో భారీ విజయం సాధించింది. మరోవైపు, ప్రతిపక్ష స్థానంలో ఉన్న ఎంవీఏ 48 సీట్లకే పరిమితమైంది. అయితే.. ఈ ఘోర పరాజయానికి కాంగ్రెస్ అతివిశ్వాసమే కారణమంటూ ఉద్ధవ్ ఠాక్రే పార్టీ నిందించింది.

దిల్లీ మద్యం కేసు.. కేజ్రీవాల్‌ను విచారించేందుకు ఈడీకి అనుమతిచ్చిన ఎల్జీ

సీట్ల పంపకాల చర్చల సమయంలో ఆ పార్టీ వైఖరి మమ్మల్ని ఎంతో బాధించిందని.. ఉద్ధవ్ ఠాక్రేను ముందుగానే సీఎం అభ్యర్థిగా ప్రకటించి ఉంటే ఫలితాలు వేరుగా ఉండేవని పేర్కొంది. ఈక్రమంలోనే సంజయ్‌రౌత్ చేసిన ఈ వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. దీన్ని బట్టి వచ్చే ఏడాది జరగనున్న పురపాలక ఎన్నికల్లో కాంగ్రెస్


## మా ప్రభుత్వ హయాంలో ఈశాన్యంలో శాంతి: అమిత్ షా

మొదటిపేజీ తరువాయి

అగర్తల: ప్రధాని నరేంద్ర మోదీ పదేళ్ల పాలనలో దేశంలో ఉగ్రదాడులు తగ్గుముఖం పట్టాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఈ పదేళ్లలో ఈశాన్య భారత్‌లో దాదాపు 9వేల మంది సాయుధ మిలిటెంట్లు లొంగిపోయారని అన్నారు. అగర్తలలో జరిగిన నార్త్ ఈస్టర్న్ కౌన్సిల్ (ఎన్ఈసీ) 72వ ప్లీనరీ సమావేశంలో అమిత్ షా పాల్గొని, ప్రసంగించారు. 20 శాంతి ఒప్పందాల ద్వారా ఈశాన్య భారత్‌లో ప్రధాని శాంతి నెలకొల్పారని..రాష్ట్రాల అభివృద్ధికి కృషి చేశారని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈశాన్య భారత్‌లో రైలు అనుసంధానత కోసం రూ.81 వేల కోట్లు, రోడ్ల నిర్మాణానికి రూ.41 వేల కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు.

అంతే కాకుండా ఈ రాష్ట్రాల్లో సేంద్రియ సాగుపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. దీనికోసం ఇప్పటికే నేషనల్ ఆర్గానిక్ కార్పొరేషన్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేసిందన్నారు. సేంద్రీయ ఉత్పత్తుల ప్యాకేజింగ్, మార్కెటింగ్, ఎగుమతి కోసం ఎన్‌ఓసీఎల్‌తో ఒప్పందాలు కుదుర్చుకోవాలని ఈశాన్య రాష్ట్రాల సీఎంలందరినీ అభ్యర్థించారు. గత నాలుగు దశాబ్దాలుగా ఇక్కడి పోలీసులు వేర్పాటువాదులతో పోరాడారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రాల్లో వారి దాడులు తగ్గాయి కాబట్టి.. ఇకపై ప్రజలకు సత్వర న్యాయం చేసేలా పోలీసు యంత్రాంగం తీరులో మార్పు రావాల్సిన సమయం ఆసన్నమైందని హోంమంత్రి పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసిన మూడేళ్లలోపు బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని షా సూచించారు.

## మోదీజీ.. కువైట్‌లో మా తాతను కలవండి.. నెటిజన్ పోస్టుకు స్పందించిన ప్రధాని



ప్రధాని నేరేంద్ర మోదీ శనివారం కువైట్ కు చేరుకున్నారు. ఈ క్రమంలోనే ఓ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. తన తాత కువైట్‌లో ఉంటారని, ఆయన్ను కలవాలంటూ ఓ నెటిజన్ మోదీని అభ్యర్థించారు. ఈ పోస్టుకు ప్రధాని స్పందించడంతో పాటు ఆయన్ను కలిసేందుకు అంగీకరించారు.

'కువైట్‌లో ప్రవాస భారతీయులతో ఆత్మీయ సమావేశంలో పాల్గొంటారు కదా. ఈ సందర్భంగా మా తాత, 101 ఏళ్ల మంగళ్ సేన్ హండా ను కలవాల్సిందిగా కోరుతున్నాను. ఆయన గతంలో ఇండియన్ ఫారిన్ సర్వీస్ లో పనిచేశారు. ఆయనకు మీరంటే ఎంతో అభిమానం' అని శ్రేయ జునేజా పేర్కొన్నారు. ఆమె తాతగారి వివరాలను ప్రధాని కార్యాలయానికి పంపించినట్లు తెలిపారు. ప్రధాని మోదీ ఈ పోస్టుకు స్పందించారు. 'కచ్చితంగా.. ఈ రోజు కువైట్‌లో హండాను కలిసేందుకు ఎదురుచూస్తున్నా' అంటూ బదులిచ్చారు.

కువైట్ పర్యటనకు బయలుదేరిన మోదీ

ఇదిలా ఉండగా.. ప్రధాని మోదీని అభిమానించే వ్యక్తుల్లో మంగళ్ సేన్ హండా ఒకరు. 2023లో హండా 100వ పుట్టినరోజున ప్రధాని మోదీ ఆయనకు ఒక లేఖను పంపారు. అందులో హండా ఐఎఫ్ఎస్ అధికారిగా ఉన్నప్పుడు భారత దౌత్య సంబంధాలతో పాటు.. ప్రపంచంలోని సంక్లిష్టమైన సమస్యల పరిష్కారానికి కృషిచేసిన తీరును అభినందించారు. ఈ లేఖను పంచుకుంటూ హండా ఎక్స్ వేదికగా ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నాయకత్వంలో భారత్ అభివృద్ధి చెందుతోందని కితాబిచ్చారు.

ఇక, రెండు రోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ.. కువైట్‌కు చేరుకున్నారు. ఆ దేశ రాజు షేక్ మిషాల్ అల్‌అహ్మద్ అల్ జుబేర్ అల్ సబహ్ ఆహ్వానం మేరకు ప్రధాని కువైట్‌లో పర్యటించనున్నారు. భారత ప్రధాని కువైట్‌కు వెళ్లడం 43 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి. ఈ సందర్భంగా కువైట్‌లో జరిగే 'హలా మోదీ' కార్యక్రమంలో దాదాపు 4 వేల మంది ప్రవాస భారతీయులు పాల్గొననున్నట్టు అధికారులు తెలిపారు.

# అలాంటి ఘటనలు జరిగితే సినిమాలకు ప్రత్యేక రాయితీలు ఉండవు: సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి

ఈ రోజు వాళ్లకు ఆ హీరో భగవత్ స్వరూపుడు అయ్యాడు. 'అలాంటి వ్యక్తిని పోలీసులు ముట్టుకుంటారా' అని ప్రశ్నిస్తున్నారు. ఓ మహిళ చనిపోయిన ఘటనలో విచారణకు పిలిస్తే దాన్ని కూడా ఈ రాజకీయ పార్టీలు తప్పుపడుతున్నాయి. ప్రభుత్వాన్ని బదనాం చేయాలని, ముఖ్యమంత్రిని తిట్టాలని నీచమైన భాష వాడారు."

"సినిమా పరిశ్రమను ప్రోత్సహించాలని ఎవరూ ఇవ్వని విధంగా రాయితీలను మా ప్రభుత్వం కల్పించింది. టికెట్ ధరల పెంపునకు, బెనిఫిట్ షోలకు అనుమతి ఇచ్చింది. ఈ క్రమంలో ప్రజల ప్రాణాలు పోతుంటే కూడా వాళ్లను ఏమీ అనొద్దని అంటారేంటి? ఫిల్మ్‌స్టార్స్, సూపర్‌స్టార్, పొలిటికల్ స్టార్స్ హత్యలు చేసినా, వాళ్లను విచారించొద్దని మీరు చట్టం చేస్తానంటే అమలు చేస్తాం. బాబా సాహెబ్ అంబేడ్కర్ ఇచ్చిన చట్టం ప్రకారం సంధ్య థియేటర్ ఘటనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా కారణమైన వాళ్లపై కేసులు పెట్టి విచారించాల్సిందే. బాధితులను ఆదుకోవాల్సిందే. ఒక్కరోజు అతను పోలీస్‌స్టేషన్‌కు పోయి వస్తే, ఏదో పెద్ద ప్రమాదం జరిగినట్టు కన్నీళ్లు కారుస్తున్నారు. ఈ సినీ ప్రముఖుల్లో ఒక్కరైనా ఆస్పత్రికి పోయారా? కానీ, ఆయన జైలు నుంచి రాగానే, వీళ్లంతా ఇంటికి క్యూ కట్టి, ఈ ప్రభుత్వాన్ని తిడుతున్నారు. ఆ పిల్లాడిని పరామర్శించేందుకు కొందరైనా సినీ ప్రముఖులు ముందుకు రాలేదంటే, సినీ ఇండస్ట్రీ , అందులోని ప్రముఖులు ఏం ఆలోచన చేస్తున్నారో, కోరుకుంటున్నారో తెలియదు"

"నేను సినీ ప్రముఖులకు ఒక విషయం స్పష్టంగా చెబుతున్నా. అమానవీయ ఘటనలను ఎట్టి పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం ఉపేక్షించదు. సినిమాలు తీసుకోండి, వ్యాపారం చేసుకోండి. డబ్బులు సంపాదించుకోండి. ప్రభుత్వం నుంచి రాయితీలు, ప్రోత్సాహకాలు తీసుకోండి. షూటింగ్‌లకు సంబంధించి ప్రత్యేక అనుమతులు కూడా తీసుకోండి. ప్రజల ప్రాణాలు పోతుంటే మాత్రం మా ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. నేను కుర్చీలో ఉన్నంత వరకూ ఇలాంటి ఘటనలను ఉపేక్షించను. ప్రజల ప్రాణాలు పోయే ఘటనలు జరిగితే ప్రత్యేక మినహాయింపులు ఉండవు. తెలంగాణ ప్రజల ప్రాణాలు కాపాడటమే నా బాధ్యత, ప్రజలకు ఇబ్బంది కలిగించే ఎవరినీ ప్రభుత్వం వదిలి పెట్టదు" అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

## 24 గంటల విద్యుత్ ఇస్తున్నట్లు నిరూపిస్తే మేమంతా రాజీనామా చేస్తాం: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

రైతుబంధు ఇవ్వడం వల్లే సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. ఇదే విషయాన్ని ప్రభుత్వం ఇచ్చిన నోట్ స్పష్టం చేస్తోంది.

4.50 లక్షల మంది గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చాం. పోడు పట్టాలున్న గిరిజనులకు రైతుబంధు ఇస్తారో.. లేదో ప్రభుత్వం చెప్పాలి. రైతుబంధుకు కోతలు పెట్టే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంది. లేకపోతే.. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి గురించి మంత్రి చెప్పేవారు కాదు. తెలంగాణలో పీఎం కిసాన్ సమ్మాన్ 20 శాతం మంది రైతులకే వస్తోంది. రైతుబంధు యథాతథంగా ఇస్తామంటే.. ఈ చర్చ ఎందుకు? పత్తి, కంది 8 నెలల పంట.. ఆర్థిక సాయం ఒక పంటకు ఇస్తారా? రెండు పంటలకు ఇస్తారా అనేది ప్రభుత్వం చెప్పాలి. పామాయిల్, మామిడి, ఉద్యాన పంటలకు రైతుభరోసా ఇస్తారా? 3 పంటలు సాగు చేసే రైతులకు మూడు విడతలుగా ఇస్తారా? మూడో పంటకు ఇవ్వాలని గతంలో రేవంత్ అన్నారు.

అసెంబ్లీ సమావేశాలు పది రోజులు పొడిగించాలి. ఎలక్ట్రిసిటీ, ఇరిగేషన్, మిషన్ భగీరథపై చర్చ చేపట్టాలి. నల్గొండ జిల్లా అభివృద్ధిపై కూడా ఒకరోజు చర్చ చేపట్టాలి. గతంలో జరిగిన తప్పులు ఎత్తిచూపితే మీకు ఇబ్బందిగా ఉంది. గతంలో చేపట్టిన ప్రాజెక్టులకు మాత్రం డబ్బా కొట్టడం సబబా? భారాస హయాంలో 24 గంటల విద్యుత్ ఇవ్వలేదని తప్పుదోవ పట్టిస్తున్నారు. భారాస పాలనలో సగటున 19.2 గంటల విద్యుత్ ఇచ్చినట్లు ఉప ముఖ్యమంత్రి చెప్పారు. కాంగ్రెస్ పాలనలో 24 గంటలు ఇస్తున్నట్లు ప్రకటనలు గుప్పిస్తున్నారు. సభ వాయిదా వేసి నల్గొండ జిల్లాకు వెళ్లి పరిస్థితులు పరిశీలిద్దాం. 24 గంటల విద్యుత్ ఇస్తున్నట్లు చూపెడితే భారాస శాసనసభాపక్షం మొత్తం రాజీనామా చేస్తుంది. రైతుబంధు మీద కాంగ్రెస్ విపరీతమైన దుష్ప్రచారం చేసింది. రైతు బతుకును మార్చిన గేమ్ ఛేంజర్ రైతుబంధు" అని కేటీఆర్ అన్నారు.

# పటాన్‌చెరు పరిధిలో భారీగా డ్రగ్స్ పట్టివేత

మొదటిపేజీ తరువాయి




సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ కుమార్, టీజీ నాబ్ ఎస్పీ సాయి చైతన్య వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లో నూతన సంవత్సర వేడుకల కోసం డ్రగ్స్ విక్రయించేందుకు రవాణా చేస్తున్న ఇద్దరు అంతర్ రాష్ట్ర నిందితులను పట్టుకున్నామన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ శివారులో అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు వ్యక్తులను శుక్రవారం సాయంత్రం టీజీ నాబ్, జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు పట్టుకున్నట్లు తెలిపారు. వారి నుంచి 1000 గ్రాముల నిషేధిత ఎండీఎంఏ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. వీరిద్దరూ డ్రగ్స్ కేసులో నిందితులుగా గుర్తించారు. ముంబయికి చెందిన మహమ్మద్ సలీం అబ్దుల్ హమీద్ షేక్, ముఖేష్ దుబేలుగా పోలీసులు గుర్తించారు.

# భారత దేశ నిర్మాణంలో కమ్యూనిస్టు పార్టీ పాత్ర కీలకం

**వందేళ్ల సిపిఐ పండుగకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి**

**ప్రతి నియోజకవర్గంలో భారీ భహిరంగ సభకు ప్రణాళిక**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 21( 95 న్యూస్)

లక్ష్మీదేవిపల్లి/కొత్తగూడెం : స్వతంత్ర పోరాటం నుంచి పురుడు పోసుకున్న కమ్యూనిస్టు పార్టీ స్వతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందని, స్వతంత్ర అనంతరం భారత దేశ నిర్మాణంలోనూ కీలక భూమిక పోషించిందని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని దారా ఫంక్షన్ హాల్ నందు శనివారం జరిగిన కొత్తగూడెం టౌన్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండలాల స్థాయి కార్యవర్గ సభ్యుల సమావేశానికి అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సిపిఐది వందేళ్ల సుదీర్ఘ పోరాట చరిత్ర అని, భారీ నీటి ప్రాజెక్టుల నిర్మాణం, బ్యాంకుల విలీనం, ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటులో సిపిఐ కీలక పాత్ర పోషించిందని, అదే క్రమంలో పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను ఎండగడుతూ ప్రజల పక్షాన పోరాడుతోందని అన్నారు. శత వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో గ్రామ గ్రామాన ఉత్సావాలి జరిపేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. డిసెంబర్ 26న జిల్లా వ్యాపితంగా జెండావిష్కరణలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ప్రతి గ్రామంలో బస్తీల్లో పెద్దఎత్తుల ఉత్సవాలు జరపాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో భారీ భహిరంగ సభలు నిర్వహించబోతున్నామని, జిల్లా స్థాయి బహిరంగ సభ జనవరిలో ఐదు లక్షల మందితి నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఈనెల 30న నల్గొండలో భారీ భహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముగింపు సభ 2025 డిసెంబర్ 25న ఖమ్మంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చంద్రగిరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్ రావు, సలిగంటి శ్రీనివాస్, మండల కార్యదర్శులు వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, కందుల భాస్కర్, రత్నకుమారి, ఫహీమ్, పొలమూరి శ్రీను, మాతంగి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

తెలంగాణ ప్రగతిశీల మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లాలోని వర్కర్స్ సమస్యల పరిష్కరించాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ ధర్నాను ఉద్దేశించి మాట్లాడారు. గద్వాల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన వర్కర్స్ అనేక సమస్యలతో సతమతమవుతున్నారని తెలిపారు.మధ్యాహ్న భోజన వర్కర్స్ గత 25 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్నప్పటికీ వీరు సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు అధికారులు విఫలమవుతున్నారని వాపోయారు. గద్వాల జిల్లాలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన వర్కర్స్ కు నేటికీ 9 10 తరగతిలో మెనూ బిల్లులు 8 నెలల నుండి పెండిరగ్లో ఉన్నాయి. కోడిగుడ్డు బిల్లులు ఆరు నెలల నుంచి పెండిరగ్లో ఉన్నాయి. మెనూ బిల్లులు మూడు నెలల నుంచి పెండిరగ్లో ఉన్నాయి నెలనెలా బిల్లులు రాక కార్మికులు అప్పుల పాల్కె భోజనాన్ని వడ్డించలేని పరిస్థితి నెట్టబడినారు. దీనికి తోడు నేడు చెల్లిస్తున్న మెనూ బిల్లులు సరిపోక నాణ్యమైన భోజనం వడ్డించడం కష్టంగా మారింది. గుడ్డు ధర ఒక్కరికి ఐదు రూపాయలు చెల్లిస్తున్నప్పటికీ నేడు మార్కెట్లో ?7 కొనుగోలు చేసి అదనంగా రెండు రూపాయలు భరించి వడ్డించాల్సిన పరిస్థితి దాపురించింది ఈ పరిస్థితుల్లో విద్యార్థిని విద్యార్థులకు పౌష్టికారాన్ని అందించాలంటే సాధ్యం కాని విషయంగా ఆచరణలో కనిపిస్తుంది భారంగా మారిన కోడిగుడ్డును ప్రభుత్వమే సరఫరా చేయాలి లేదంటే మార్కెట్ ధరలతో పోల్చి బిల్లులో పొందుపరిచి బిల్లులు ఇవ్వాలి. పిల్లలకు రాగిజావను వడ్డించడం కోసం పిండి పంపిణీ చేస్తున్నారు తప్ప పిండిని జావా చేయడానికి సరిపడు వంట చెరుకును సమకూర్చడం లేదు వంట చెరుకును సమకూర్చకపోవడం వల్ల వర్కర్స్ పై వంట చెరుకును కొనడం వల్ల అధిక భారం పడుతుంది కనీసం పారితోషకమైన సరిపడా మెనూ బిల్లు అయినా రాగు జావాకు చెల్లించాలి. ప్రభుత్వ పాఠశాలలో వంట చేస్తున్న వర్కర్స్ పై కలెక్టర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గారు ఒత్తిడి చేసి గుడ్డును వారంలో మూడుసార్లు వడ్డించాలని వర్కర్స్ ఇబ్బంది పెడుతున్నారు వర్కర్స్ ను ఇబ్బంది పెట్టడంతో గుడ్డు నువ్వు భారమైన సరే చెల్లించాల్సి వస్తుంది ఇట్లా చెల్లించడం వల్ల వర్కర్స్ ఇంకా అప్పులలో మీ తేలుతున్నారు. నెలల తరబడి బిల్లులు పెండిరగ్లో ఉండటం వల్ల మార్కెట్లో కిరాణా షాపుల్లో కూడా ఇవ్వడం లేదు కాబట్టి సహజంగా వర్కర్స్ స్కీమ్ కొనసాగించాలంటే ప్రభుత్వం అధికారులు సరిపడే మెనూ బిల్లులను ఎగ్గను ప్రభుత్వ సరఫరా చేయటం జీతాలు పెంచడం నేరజల బిల్లు చెల్లించడం కోసం త్వరితగతిన చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో జనవరి ఒకటి తారీకు నుండి పాఠశాలలలో గుడ్డును వడ్డించడం పూర్తిగా బంద్ చేస్తున్నాం కావున సహకరించి అధికారులు మధ్యాహ్న భోజన వర్కర్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ భాష రాజు కృష్ణయ్య అంపమ్మ జయన్న పల్లవి అలివేల భాగ్యమా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి




**ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్**

వనపర్తి జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న రేడియంట్ హైస్కూల్ విద్యార్థి మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ డిమాండ్ చేశారు. శనివారం ఆత్మకూరు పట్టణంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం పెద్ద మారు గ్రామానికి చెందిన భాస్కరరావు కుమారుడు హరీష్ రావు వనపర్తి జిల్లా సమీపంలోని తిరుమలయ్య గుట్ట దగ్గర ఉన్న రేడియంట్ హైస్కూల్ లో 9వ తరగతి చదువుతున్నాడు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం పాఠశాల సమీపంలోని మన్యం అనే రైతు తన వేరుశనగ పంటకు కంచెను ఏర్పాటు చేశారు. ఈ కంచకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంతో అది తెలియని విద్యార్థి విద్యుత్ షాక్ కు గురై అక్కడక్కడే మృతి చెందాడు. పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే విద్యార్థి చనిపోయినట్లు ఆయన ఆరోపించారు.సంఘటన తరువాత పాఠశాల యాజమాన్యం అక్కడి నుండి పరారు కావడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులపై యాజమాన్యం పర్యవేక్షణ లేకపోవడం తోనే ఇలా సంఘటన జరిగిందన్నారు. పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తూ ప్రైవేటు పాఠశాల నడపడం నేరమన్నారు. పాఠశాల యాజమాన్యాన్ని తక్షణమే అరెస్టు చేసి పాఠశాల గుర్తింపును రద్దు చేసి ప్రభుత్వ ఉద్యోగాలలో ఉన్న యాజమాన్యం సభ్యులను సస్పెండ్ చేయాలన్నారు. మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి 20 లక్షలు ఎక్స్రగ్రేషియా చెల్లించాలని..ఆ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో

# తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలి

**విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా ఎస్పీ**

**అన్నపురెడ్డిపల్లిలోని తెలంగాణ సాంఘీక,సంక్షేమ బాలురా ఆశ్రమ పాఠశాల మరియు కళాశాలను తనిఖీ**

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆకస్మిక తనిఖీ**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 21( 95 న్యూస్)

హాస్టల్ గదులను మరియు వంటశాలను తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ అన్నపురెడ్డిపల్లిలోని సాంఘిక,సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను మరియు కళాశాలను ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగింది.ముందుగా తరగతి గదులకు వెళ్లి అక్కడ ఉపాధ్యాయుల బోధనా విధానాన్ని పరిశీలించి,విద్యార్థులను వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థుల అందరితో సమావేశమయ్యారు.హాస్టల్లో ఉంటూ చదువుకునే విద్యార్థులు కష్టపడి చదువుకొని తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో మెలుగుతూ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి చేరేలా మెలగాలని తెలియజేశారు.మన తల్లిదండ్రులను చదువు చెప్పే గురువులను జీవితంలో ఏ స్థాయికి చేరినా మరువకూడదని తెలిపారు.చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని సూచించారు.సినిమాలలో చూపించే మంచిని మాత్రమే తీసుకొని ఆ మార్గంగా స్ఫూర్తిని పొందాలని,హీరో లాగా నిజజీవితంలో ఫీలయ్యి చెడు మార్గంలో నడిస్తే చివరికి జీరో అవుతారని అన్నారు.అనంతరం వంటశాలను స్టోర్ రూమ్ మరియు డైనింగ్ హాలును పరిశీలించి అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు.తెలంగాణ ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న కొత్త మెనూ అమలు గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజన కార్యక్రమంలో పాల్గొని వారితో కలిసి విందులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,జూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి,అన్నపురెడ్డిపల్లి ఎస్సై చంద్రశేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ను భర్తరఫ్ చేయాలి






**రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**

**కొత్వాల నాయకత్వంలో పాల్వంచలో కాంగ్రెస్ శ్రేణుల నిరసన**

పాల్వంచ :డిసెంబర్ 21(95న్యూస్ )

భారత రాజ్యాంగ నిర్మాత,పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హెూం శాఖా మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను యావత్ భారతదేశం ప్రజలు ఖండిస్తున్నారని,అమిత్ షా ను కేంద్ర మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేయాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్,డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.అమిత్ షా భారతరత్న అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.శనివారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో కొత్వాల నాయకత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలు బ్లాక్ బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు.అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి కేంద్ర మంత్రి అయిన అమిత్ షా,అంబేద్కర్ పై వ్యాఖ్యానించడం సిగ్గుచేటు అని అన్నారు.అంబేద్కర్ ఒక వ్యక్తి కాదు,ఒక శక్తి అని,ఆయన యావత్ భారత దేశ ప్రజలకు ఆరాధ్యుడు అని అన్నారు.అమిత్ షా వ్యాఖ్యలను తీవ్రం గా పరిగణించి,అమిత్ షా ను కేంద్ర మంత్రివర్గం నుండి వెంటనే భర్తరఫ్ చేయాలని కొత్వాల డిమాండ్ చేశారు.తక్షణమే అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని,లేనిచో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని కొత్వాల వెల్లడించారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య,మహీపతి రామలింగం,మేదరమెట్ల వెంకటేశ్వరరావు,కాల్వ భాస్కర రావు,బద్ది కిషోర్,ఎస్విఆర్కె ఆచార్యులు, కనగాల నారాయణరావు,బాలినేని నాగేశ్వరరావు,వై వెంకటేశ్వర్లు,జమ్ముల సీతారాంరెడ్డి,కాపర్తి వెంకటాచారి,చింతా నాగరాజు,కాపా శ్రీను,వాసుమల్ల సుందర్ రావు, కందుకూరి రాము,ఎస్కె చాంద్ పాషా, దారా చిరంజీవి, పైడిపల్లి మహేష్, బాశబోయిన అశోక్, ఉండేటి శాంతివర్ధన్,కటుకూరి శేఖర్,భూక్యా గిరి ప్రసాద్,కొత్తపల్లి రవి, వీరమల్ల గణేష్,బండి నాగరాజు,ఎస్కె సత్తార్, కొండలరావు,నగేష్,రాము, నల్లమల్ల సత్యం,ఏలూరి రామారావు,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు రానున్న ఉపరాష్ట్రపతి.. 500 మంది రైతులతో ముఖాముఖి ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ తెలంగాణలో పర్యటించనున్నారు.

దిల్లీ: ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ తెలంగాణలో పర్యటించనున్నారు. ఈనెల 25న మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలో ఉన్న ఐసీఏఆర్ - కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించనున్నారు. అక్కడ సేంద్రియ విధానంలో సాగు చేస్తున్న 500 మంది రైతులతో ముఖాముఖిలో పాల్గొననున్నారు. అదే రోజు రాత్రి కన్హా శాంతివనంలో బస చేస్తారు. 26న ఉదయం దిల్లీకి తిరిగి వెళ్లనున్నారు. ఉపరాష్ట్రపతి పర్యటనపై సీఎస్ శాంతికుమారి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉపరాష్ట్రపతి పర్యటనకు వివిధ శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సమావేశంలో డీజీపీ జితేందర్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు

**ఎస్సై సంతోష్ కుమార్**



పరిగి:95 న్యూస్ డిసెంబర్ 21

మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ అన్నారు. శనివారం రాత్రి వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు ఎస్ఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో ఇద్దరు వ్యక్తులు పట్టుబడ్డారు అని ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనాలు నడప రాదని మద్యం సేవించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలలో విలువైన ప్రాణాలు కోల్పోతున్నారు అని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అతివేగం ప్రమాదకరమని రోడ్డు భద్రత నియమ నిబంధన పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నాగేంద్రప్ప , కానిస్టేబుల్ శేఖర్ , శంకర్ ,గంగేష్, ముషేర్ ,హెూంగార్డు రఘు తదితరులు పాల్గొన్నారు.

## దేవుళ్ళంతాఅగ్ర జాతి వాళ్లే.. !

**బహుజనుల జాతి దేవుడు అంబేద్కర్ మాత్రమే...**

**రత్నకుమార రాష్ట్ర ఉపాధ్యక్షురాలు**



కొత్తగూడెం డిసెంబర్ 21(95 న్యూస్)

లౌకిక ప్రజాస్వామ్య భారతదేశంలో ఒకరి మనోభావాలను మరొకరు దెబ్బతీయడానికి అవకాశం లేదని ఎవరికైనా అహం అడ్డు వస్తే వారి జాతి కోసం పరితపించవచ్చునని

అంతేకానీ ఇతర మతాలను కులాలను ఇతరులు నమ్ముకుని ఆరాధించే అంబేద్కర్ లాంటి నేతలనునోటికొచ్చినట్టు మాట్లాడితే చరిత్ర తగిన గుణపాఠం చెప్తుందని అంబేద్కర్ లాంటి మహానీయుని అధికారముంది కదా అని అమిత్ షాలాంటి వారు అవమానిస్తే కాలం తగిన గుణపాఠం చెబుతుందని కరిస రత్నకుమారి హెచ్చరించారు,

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని అవమానించిన అమీత్ షా ను వెంటనే పదవి నుండి సస్పెండ్ చేయాలని బడుగు బలహీన వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఆరాధ్య దైవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు పార్లమెంటులో రాజ్యాంగంపై చర్చ సందర్భంగా ఓ ప్రకటనలో అంబేద్కర్ ని అవమానించేలా మాట్లాడటం బాధాకరమని అంబేద్కర్, అంబేద్కర్, అనడం ఫ్యాషన్ అయిపోయింది అలా పదేపదే అంబేద్కర్ పేరు స్మరించే బదులు ఏ దేవుడిని స్మరించుకున్న ఏడు జన్మల దాకా స్వర్గ ప్రాప్తి లభించేది అని అమిత్ షా అన్న మాటలకు బహిరంగ క్షమాపణలు చెప్పి పదవి నుండి తప్పుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కరిష రత్నకుమారి మాట్లాడడం జరిగినది బడుగు బలహీన వర్గాలకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ దే దేవుడు అలాంటి దేవుని అవమానించిన ఎంతటి వారినైనా క్షమించేది లేదని అంబేద్కర్ వారసులుగా హెచ్చరిస్తున్నాము ఈ కార్యక్రమంలో కరిష రత్నకుమారి, మేదిని లక్ష్మి, మద్దెల విజయలక్ష్మి, షమీమ్,శోభ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు

## 4బాలిక కిడ్నాప్.. గుడిహత్నూరులో ఉద్రిక్తత, పోలీసులపై దాడి

గుడిహత్నూరు: ఓ యువకుడి ఇంటి ముందు ఎస్సీ కాలనీ వాసులు ఆందోళనకు దిగిన ఘటన ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూరులో తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. యువకుడు.. బాలికను కిడ్నాప్ చేసి, ఇంట్లో దాచిపెట్టాడని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితి అదుపు చేసేందకు ప్రయత్నించగా.. కాలనీవాసులు వాగ్వాదానికి దిగారు. యువకుడిని అప్పగించాలంటూ పోలీసులపై రాళ్ల దాడికి దిగారు. ఈ ఘటనలో సీఐ భీమేశ్, ఇచ్చోడ ఎస్.ఐ తిరుపతికి గాయాలయ్యాయి. ఇరువర్గాలకు సర్దిచెప్పిన పోలీసులు .. యువకుడి ఇంట్లో ఉన్న బాలికను ఆసుపత్రికి తరలించారు.



# అగ్ని ప్రమాద ఘటనపై విచారణ జరిపించండి

## ఎమ్మార్వోకి వినతి పత్రాన్ని సమర్పించిన న్యాయవాది శ్రీకాంత్

**అంబర్పేట్ డిసెంబర్ 21(95 న్యూస్)**
అంబర్ పేట తురాబ్ నగర్ లోని ప్రభుత్వ మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ హాస్టల్లో గురువారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరపాలని న్యాయవాది దేవరుప్పల శ్రీకాంత్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శుక్రవారం అంబర్ పేట ఎమ్మార్వో వీర బాయికి ఆయనవినతి పత్రాన్ని సమర్పించారు
నిర్మాణ దశలో ఉన్న భవనంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా మైనార్టీ హాస్టల్ ను నడుపుతున్నారని ఆయన పేర్కొన్నారు. విద్యార్థినులు ఉండే ఈ హాస్టల్లో ఫైర్ సేఫ్టీ నిబంధనలను ఎక్కడ పాటించలేదని ఆరోపించారు.
రాత్రి జరిగిన అగ్ని ప్రమాద ఘటనతో విద్యార్థినిలు తీవ్ర ఆందోళనకు గురయ్యారనిఆయన తెలిపారు. నిర్మాణ దశలో ఉన్న భవనంలో ఎలాంటి ఫైర్ సేఫ్టీ జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ప్రమాదం జరిగిందని ఆయన ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తు, ప్రాణాలను దృష్టిలో పెట్టుకుని ఘటనకు కారణ మైన భవన యాజమాన్యం



మీద చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా జనవాసాల మధ్యలో ఉన్న హాస్టల్ భవనాన్ని వేరే చోటుకు మార్చాలని భవిష్యత్తులో ఇలాంటి



ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు. తీసుకోవాలని శ్రీకాంత్ కోరారు.

# ఇష్టానుసారంగా బిపిఎల్ కేబుల్ తవ్వకాలు. ధ్వంసం చేస్తున్న మిషన్ భగీరథ పైపులు అండర్ డ్రైనేజ్ మోరీలు






**95 న్యూస్ డిసెంబర్ 21 సంగారెడ్డి జిల్లా స్టాపర్ గోపాల్**
హత్నూర మండలం
మండల కేంద్రమైన హత్నూర ఐటిఐ.దౌల్తాబాద్. కొన్యాల.గ్రామాలలో రహదారి పక్కనే బిపిఎల్ సమస్త కాంట్రాక్టర్ ఫైబర్ కేబుల్ తవ్వకాలను ఇష్టానుసారంగా తవ్వి వదిలేసారు.సుమారు15 రోజులు గడిచిన పూడ్చడం మాత్రం మర్చిపోయి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపించారు. అటుగా వెళ్లే వాహనదారులు తమ ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. హత్నూర గ్రామంలో మిషన్ భగీరథ పైప్ లైన్లు అండర్ డ్రైనేజీ మోరీలు సైతం ధ్వంసం చేస్తూ బిపిఎల్ ప్రైవేట్ సంస్థ కేబుల్ కాంట్రాక్టర్
నానా రకాలుగా ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. తరచుగా ప్రమాదాలు జరిగే చోటనే తవ్వకాలు జరిపి ఇష్టానుసారంగా వదిలేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న కేబుల్ కాంట్రాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హత్నూర గ్రామంతో పాటు ఆయా గ్రామాల ప్రజలు కోరారు,

# ఆల్ ఇండియా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గా నియమితులైన భేరి రామచందర్ యాదవ్

**95 న్యూస్ డిసెంబర్ 21**




...MINORITY SAMKSHEMA SANGAM - TELANGANA
నియామక పత్రం

ఆల్ ఇండియా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా భేరి రామచంద్ర యాదవ్ నియమితులైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జ్యోతిరావు పూలే ఆశయాలు బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలు,కొమరం భీమ్ ఆశయాలు, డాక్టర్ అబ్దుల్ కలాం ఆశయాల కనుగుణంగా రాష్ట్రంలోని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు సేవ చేస్తానని అన్నారు.నాపై నమ్మకం ఉంచి పెద్దలు ఆల్ ఇండియా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ సంఘం తెలంగాణ శాశ్వత తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొత్త విజయభాస్కర్ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించారు.మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా తూచా తప్పకుండా బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం, అభివృద్ధి కోసం పనిచేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రానికి చెందిన పలువురు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ జాతీయ రాష్ట్ర నాయకులు బేరి రామచందర్ యాదవ్ ని ప్రత్యేకంగా అభినందించారు. అభినందనలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి బేరి రామచందర్ యాదవ్ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## రాజకీయాలకు కొత్త మలుపు రాజన్న కొడుకు..

# రాజకీయవారసుల్లో కీర్తి.. యువతకు స్ఫూర్తి నింపిన వైయస్ జగన్మోహన్ రెడ్డి...
# గంగవరం రామకృష్ణారెడ్డి





**వనపర్తి జిల్లా 95 న్యూస్, ప్రతినిధి డిసెంబర్ 21:**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, పులివెందుల ఎమ్మెల్యే,వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమారుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి కి
వనపర్తి కాంటెస్ట్ ఎమ్మెల్యే గంగవరం రామకృష్ణరెడ్డి శనివారం జన్మదిన శుభాకాంక్షలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కంటెస్టెంట్ ఎమ్మెల్యే గంగవరం రామకృష్ణారెడ్డి
మాట్లాడుతూ,సొంత అధికార పార్టీని విభేదించి రాజకీయాల్లో ఒక చరిత్రను సృష్టించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని చెప్ప కోవచ్చుని,దేశ రాజకీయాల్లో ఎంతోమంది రాజకీయ వారసులు ఉన్నప్పటికీ ఇంత గొప్ప ప్రజాదారణ పొందిన వ్యక్తి బహుశా జగన్మోహన్ రెడ్డి ఒక్కరే ఉంటారని కొనియాడారు.
రాజశేఖర్ రెడ్డి సంక్షేమ పథకాలు తనను ఆకర్షించాయని రాజకీయాలంటే గిట్టని తాను, ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలన్న కోరిక,రాజకీయాల్లో మంచి చేస్తే ప్రజలు ఇంతగా ప్రేమిస్తారన్నది రాజశేఖర్ రెడ్డి మరణం ద్వారా తెలిసిందని,రాజశేఖర్ రెడ్డిని మించిన ప్రజాదరణ జగన్మోహన్ రెడ్డిలో ఉందని కావున తాను వారి రాజకీయ విధానాలను అభిమానిస్తానని, ఇలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని, యువకులు తమ వ్యక్తిగతంగా, తమ ఆశయాలకు తగ్గట్టు రాజకీయాల్లో రావాలని,సమాజ మార్పుకై,సొంత ఆశయాలకై యువత పరితపించాలని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా ఆయన జగన్మోహన్ రెడ్డికి ఆదేవుడు సంపూర్ణ ఆరోగ్యాన్ని ఆయుష్షుని ఇవ్వాలని ఆయనకు మరొక్కసారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# సతీష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



**అంబర్పేట్ డిసెంబర్ 21 (95 న్యూస్ )**
సీనియర్ జర్నలిస్ట్ సతీష్ ముదిరాజ్ గురుస్వామి ఆధ్వర్యంలో శనివారం శ్రీ అయ్యప్ప స్వామి వారి పడిపూజ కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. పొన్నాడ సుందర్ గురుస్వామి చేతుల మీదుగా జరిగిన ఈ పడిపూజ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమనూరి సతీష్ గురు స్వామి, రాఘవ గురుస్వామి బృందం ఆధ్వర్యంలో జరిగిన భజన కార్యక్రమం అందర్నీ అలరించింది. ఈ కార్యక్రమంలో గురుస్వాములు తిరుపతి గుప్తా, తవిటి వెంకటేష్ ముదిరాజ్, సత్యనారాయణ గుప్తా, పండిత్, రాములు, బుజ్జి మురళీధర్, మురుగన్, మహేశ్వరి, సుమాలీక తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన పట్టణ అధ్యక్షులు రంగారావు



## పార్టీ సంస్థా గత వ్యవహారాలపై చర్చించిన పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకలరంగారావు

**పాల్వంచ :డిసెంబర్ 21(95న్యూస్ )**
టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని హైదరాబాద్ లోని వారి నివాసంలో కలిసి కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సంస్థా గత వ్యవహారాలపై చర్చించిన పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు.కొత్తగూడెం నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేయడం, పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ పతకాలు అమలు తీరు పర్యవేక్షంచడం కోసం కొత్తగూడెం నియోజకవర్గానికి ఇంఛార్జ్ ను నియమించి కార్యకర్తల్లో ఉత్సాహం నింపాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నూరు శాతం ఫలితాలు సాధిస్తామని నూకల రంగారావు మహేష్ కుమార్ గౌడ్ కి తెలిపారు.
అదే విదంగాటీపీసీసీ అధ్యక్షులు మాట్లాడుతూ బిఆర్ ఎస్ ప్రభుత్వం లో కాంగ్రెస్ కార్యకర్తలు మీద పెట్టిన
అక్రమ కేసులు త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి కేసులు ఎత్తి వేయడానికి కృషి చేస్తానని, త్వరలో జిల్లా పర్యటనకు వస్తానని హామీ ఇచ్చారని పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు ఒక ప్రకటన లో తెలిపారు.

# ఆంద్ర జలాశయం ప్రాజెక్టు చైర్మన్ గా సతీష్ కుమార్

## సతీష్ కుమార్ ని అభినందించిన మండల టిడిపి అధ్యక్షుడు చలుమూరి వెంకట్రావు



**విజయనగరం జిల్లా, మెంటాడ, డిసెంబర్ 21, 95 న్యూస్ ప్రతినిధి :-**
టిడిపి పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా పార్టీలో క్రియాశీలకంగా నమ్మకంతో మంచి కార్యకర్తగా పేరొందిన కోడి సతీష్ కుమార్ ను నియోజకవర్గంలో అత్యంత కీలకమైన ఆంద్ర జలాశయం సాగునీటి ప్రాజెక్ట్ చైర్మన్ గా ఎన్నిక కావడంతో పలువురు టిడిపి కార్యకర్తలతో పాటు టిడిపి మెంటాడ మండల అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు అభినందించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ టిడిపిలో క్రియశీలక సభ్యునిగా ఉన్న తనకి ఈ మంచి పదవి వరించడం ఆనందంగా ఉందని మంత్రులు శ్రీనివాసరావు, సంధ్యారాణి కు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ అధిష్టానం నాకు ఇచ్చిన బాధ్యతను దృష్టిలో పెట్టుకుని రైతులకు ఎటువంటి సమస్యలు రాకుండ సాగునీటి ప్రాజెక్టులలో తలెత్తిన ప్రతి సమస్యను పరిష్కారం చేస్తానని అన్నారు. రానున్న రోజుల్లో ప్రాజెక్టుని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా పెద్దలు సలహాలు సూచనలు తీసుకుని ముందుకు నడిపిస్తానని తెలియజేశారు. అనంతరం తనను అభినందించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# జ్యోతి బాపూలే బాలికల గురుకుల పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



**పరిగి 95 న్యూస్ డిసెంబర్ 21**
నేడు జాతీయ గణితం దినోత్సవం ని పురస్కరించుకొని, మహాత్మ జ్యోతి బాపూలే బాలికల గురుకుల పాఠశాల పరిగి నందు ప్రత్యేక ఆహ్వానీతులు పార్థసారధి , సేవ రత్న అవార్డు గ్రహీత డాక్టర్ వెన్న. ఈశ్వరప్ప (స్టేట్ ఒ బీ సి మోర్చా జనరల్ సెక్రటరీ ), పెంటయ్య గుప్తా, విజయ్ కుమార్, నరసింహ,గోవింద్ నాయక్, సిద్దిక్, పాఠశాల ప్రిన్సిపాల్ హరిత,సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం లో భాగంగా పాఠశాల లో వివిధ గణితశాస్త్ర ప్రదర్శన, సంస్కృతి కార్యక్రమాలు, వివిధ రకాల పోటీలు నిర్వహించడం జరిగింది. ప్రతేక విందు భోజనం ఏర్పాటు చేసారు.ఆహ్వానితులు అయినట్టు వంటి విద్యార్థులకోసం బ్లాక్ బోర్డు లు , వివిధ రకాల పుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమంలో సేవా రత్న అవార్డు గ్రహీత డాక్టర్ వెన్న ఈశ్వరప్ప విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన జీవితం, విద్య యొక్క విలువలు వారి జీవిత అనుభవాలు పలు విషయాలపై అమూల్యమైన సందేశాన్ని విద్యార్థులతో పంచుకోవడం జరిగింది.

# ఎన్నికలు ఎప్పుడొచ్చినా వైసీపీదే మళ్లీ అధికారం

- మాజీ మంత్రి పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్
- ఓట్లేసిన ప్రజలను చంద్రబాబు నిలువునా దగా చేశాడు
- వైసీపీ మళ్లీ వచ్చిఉంటే సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెట్టేది
- జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం చేసేందుకు ప్రజలహ సిద్ధంగా ఉన్నారు
- వైసీపీ నగర ఇన్చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్
- పర్వతరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు
- వేలాది మంది నడుమ అట్టహాసంగా సాగిన జగన్ జన్మదిన కేక్ కటింగ్
- మెగా రక్త దాన శిబిరంలో రక్తదానం చేసిన 500 మంది కార్యకర్తలు

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం రాంజీ నగర్ లోని నగర నియోజకవర్గ కార్యాలయంలో



వైసీపీ నగర ఇన్చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. వేలాదిగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తల నడుమ వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు అంబరాన్ని అంటాయి. బాణసంచా చప్పుళ్ళతో.. జై జగన్.. జై వైస్సార్సీపీ.. నినాదాలతో కార్యాలయ ప్రాంగణం మార్మోగింది. వేలాది మంది నడుమ వైఎస్ జగన్ జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదిగా విచ్చేసిన మాజీ మంత్రి అనీల్ కుమార్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుని.. అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మెగా రక్త దాన శిబిరంలో 500 మంది వైసీపీ కార్యకర్తలు పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువతను అభినందించి సర్టిఫికేట్లు అందజేశారు.

**జగన్మోహన్ రెడ్డి మళ్లీ సీఎం కావడం ఖాయం : మాజీ మంత్రి**



ఈ సందర్భంగా మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీదే మళ్లీ అధికారమని.. మళ్లీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి సీఎం కావడం ఖాయమని జోస్యం చెప్పారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి మీద ప్రజలు చూపిస్తున్న అభిమానం చెరగనిదని పేర్కొన్నారు.

**సంక్షేమం, అభివృద్ధి జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యం : పర్వత రెడ్డి**

ఈ సందర్భంగా వైసీపీ నగర ఇన్చార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే.. సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా పరుగులు తీసేదని.. ప్రజలు భావిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని.. చంద్రబాబు నాయుడు ఆశలన్నీ వమ్ము చేసి ప్రజలను నిలువునా దగా చేశారని విమర్శించారు. ప్రజల్లో



కూడా మార్పు వస్తుందని.. వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకునేందుకు.. సమాయత్తమవుతున్నారని స్పష్టం చేశారు. జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై.. జగన్మోహన్ రెడ్డికి ప్రజలపై ఉన్న అభిమానం తరగనిదని నిరూపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు సన్నపురెడ్డి పెంచల రెడ్డి, వైసీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు హంజా హుస్సేని, వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు ఊటుకూరు నాగార్జున, విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆశ్రిత్ రెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షులు మంచి కంటి శ్రీనివాసులు, మాజీ ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి, డివిజన్ నాయకులు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మళ్లి...భయపడకు మేమున్నాం...

- కంచి మల్లికార్జున రెడ్డికి మంత్రి నారాయణ భరోసా...
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి నారాయణ....





నారా లోకేష్ సేవాసమితి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కంచి మల్లికార్జునరెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యానికి గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మల్లికార్జునరెడ్డిని పరామర్శించారు. ఏం మల్లి ఎలా ఉన్నావ్,నీ ఆరోగ్యం ఎలా ఉంది అని మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ స్వయంగా ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మల్లి...నేను నెల్లూరుకి రాగానే వచ్చి కలుస్తా,నువ్వేం భయపడకని మంత్రి నారాయణ ఆయనకు హామీ ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతీ కార్యకర్తకు పార్టీ, నేను ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఈ మేరకు మంత్రి నారాయణ భరోసా కల్పించారు.

## పెన్నా డెల్టా చైర్మన్,వైస్ చైర్మన్ ల ఎంపిక



నెల్లూరు నగరంలోని ఇరిగేషన్ సర్కిల్ కార్యాలయంలో జరిగిన ఎన్నికలలో పెన్నా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ గా జెట్టి రాజగోపాల్ రెడ్డి(గోపిరెడ్డి),వైస్ చైర్మన్ గా బీద గిరిధర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వైస్ ఛైర్మన్ బీద గిరిధర్ మాట్లాడుతూ తనపై అపార నమ్మకంతో పెన్నా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ ఛైర్మన్ గా అవకాశం కల్పించిన తెలుగుదేశం పార్టీ అధిష్టానమునకు సదా రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పెన్నా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ ఛైర్మన్ గా నా ఎన్నిక సజావుగా సాగేందుకు పూర్తిస్థాయి తోడ్పాటును అందించిన జిల్లా మంత్రులకు,శాసనసభ్యులకు,పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పెన్నా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్,అధికారులను సమన్వయం చేసుకుంటూ క్షేత్ర స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తానని గిరిధర్ స్పష్టం చేశారు. పెన్నా డెల్టా పరిధిలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు,రైతు కళ్ళలో ఆనందం నింపేందుకు శక్తి వంచన లేకుండా శ్రమిస్తానని బీద గిరిధర్ పేర్కొన్నారు.

## అజీజ్ ను కలిసిన ఆవాజ్ కమిటీ



ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం నాడు రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ హాజీ అబ్దుల్ అజీజ్ ను పలువురు నేతలు మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాలు,పుష్ప గుచ్చములతో ఘనంగా సత్కరించారు. ఈ మేరకు అబ్దుల్ అజీజ్ ను కలిసిన వారిలో ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్,జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్,షేక్ చాన్ బాషా,షేక్ నజీర్ భాష,సయ్యద్ సర్దార్ అహ్మద్,సయ్యద్ అన్సర్ తదితరులు ఉన్నారు.

## మా పీఏలతో సమావేశం పెట్టాలనుకున్నారా

### ఇంత పెద్ద సమావేశానికి మాకు నేరుగా సమాచారం ఇవ్వలేరా
### దిశా సమావేశంలో అధికారులపై ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఫైర్



జిల్లా అధికారులతో నిర్వహించే సమీక్షా సమావేశాల ఎమ్మెల్యేల పీఏలతో నిర్వహించాలని అనుకుంటున్నారా అని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట (కావ్య) కృష్ణారెడ్డి ప్రశ్నించారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. జిల్లా పరిషత్ సమావేశంలో ప్రోటోకాల్ విషయంపై అధికారులపై కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఫైర్ అయ్యారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న దిశా సమావేశంలో జిల్లాలోని మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఇతర ప్రజా ప్రతినిధులకు సమాచారం అందలేదని ఇది చాలా దారుణం అని కేవలం తమ పీఏలకు వాట్సాప్ లో మేసేజ్ వచ్చిందని ఇంత పెద్ద మీటింగ్ కు నేరుగా తమకు సమాచారం ఇవ్వకుండా తమ పీఏలకు చెప్పడం ఏంటి అని జిల్లా కలెక్టర్ ను నిలదీశారు. ఎమ్మెల్యే కు వివరణ ఇచ్చే ప్రయత్నం చేసిన జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి జడ్పీ సీఈఓ అందరికీ ఉత్తరం రూపంలో ఎమ్మెల్యే కార్యాలయానికి పంపించారని చెప్పగా.. ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆగ్రహంతో తమ పీఏకు సంచారం ఇచ్చారు. పీఏలతోనే సమావేశం నిర్వహిద్దమా అని కలెక్టర్ ను ప్రశ్నించారు. ఇంకో సారి ఇలా జరగకుండా చూడాలని ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అధికారులను కోరారు.

## డి మార్ట్ లో పదార్థాల నాణ్యతలు తనిఖీ





నగరంలోని ప్రముఖ వ్యాపార సంస్థ డి మార్ట్ లో విక్రయిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించేందుకు నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య,జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వరరావులు సంయుక్తంగా శనివారం సాయంత్రం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారుల ఫిర్యాదు మేరకు డి మార్ట్ లో ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేస్తున్నామన్నారు. అందులో భాగంగా ఎక్స్పైరీ డేట్ ఉన్నప్పటికీ లయన్ డేట్స్ ప్యాకెట్లు నాణ్యత కోల్పోయి వినియోగించడానికి పనికిరానివిగా ప్రాథమికంగా తేల్చామని తెలిపారు. ప్యాకెట్లను తమతో తీసుకెళ్లి ల్యాబ్ ల ద్వారా పరీక్షలు నిర్వహించి తదుపరి చర్యలు తీసుకోనున్నామని వారు స్పష్టం చేశారు. అదే విధంగా బ్రెడ్ ప్యాకెట్స్ ఎక్స్పైరీ డేట్ రేపటికి ఉండగా ఈరోజు కూడా వినియోగదారులకు అందుబాటులో ప్రదర్శించడాన్ని తీవ్రంగా తప్పుపడుతున్నామని వారు తెలిపారు. పూర్తి స్థాయి నివేదికలు అందుకున్న తర్వాత తగిన నోటీసులు జారీ చేసి సంస్థపై చర్యలు తీసుకుంటామని ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య,జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి వెంకటేశ్వరరావులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో

## ప్రైవేట్ భాగస్వామ్యంతో నుడా తరుపున లేఔట్స్ వేస్తాం

- నిర్ణీత వ్యవధిలోనే లేఔట్స్ కి అప్రూవల్ వచ్చేలా చర్యలు
- నుడా అనుమతులు లేకుండా లేఔట్లు వేస్తే ఇబ్బందులు తప్పవు
- మంత్రి నారాయణ సహకారంతో ఔటర్ రింగ్ రోడ్డు ఫైల్ లో కదలికలు
- నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి స్పష్టం
- ప్లానింగ్, ఇంజనీరింగ్, అకౌంట్ శాఖలతో సమీక్ష సమావేశం

ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో నుడా పరిధిలో లేఔట్స్ అభివృద్ధి చేసి.. నుడాకు రెవెన్యూ పెంచే విధంగా చర్యలు తీసుకుంటున్నామని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి వెల్లడించారు. నుడా ఆఫీసులోని తన ఛాంబర్ లో ప్లానింగ్ డిపార్ట్మెంట్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై అధికారులతో నుడా చైర్మన్ చర్చించారు. నుడా పరిధిలో వేసే లేఔట్లకు 24 గంటల్లోనే అనుమతులు వచ్చేలా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. మంత్రి నారాయణ ఆదేశాల మేరకు లేఔట్ యజమానులకు 24 గంటల్లోనే



అనుమతులు ఇవ్వాలని.. నిబంధనలకు విరుద్ధంగా లేఅవుట్స్ వేస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ విషయంలో పంచాయతీ సెక్రటరీ అధికారులకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే ఔటర్ రింగ్ రోడ్డు స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గతంలో తాను చైర్మన్ గా ఉన్న సమయంలో ఔటర్ రింగ్ రోడ్డు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశామని.. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం దాన్ని నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. మంత్రి నారాయణ సహకారంతో ఔటర్ రింగ్ రోడ్డు అంశంలో సీరియస్ గా దృష్టి సారించి.. పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. వసతులు లేక మూలన పడ్డ పార్కులకు పూర్వ వైభవం తీసుకొచ్చేలా గ్రీనరీ ని పెంపొందిస్థామని అన్నారు. ఎంజిబీ లేవుట్స్ స్థితిగతులను అధికారులను అడిగి ఆయన తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు

## యూరియా కొరత తీర్చాలని కిసాన్ మోర్చా వినతి

నెల్లూరు జిల్లాలో విపరీతమైన యూరియా కొరత కారణంగా రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతూ రోజుల తరబడి పొలం పనులు మానుకుని ఎరువుల దుకాణాల ముందు పడిగాపులు కాస్తున్నందున యుద్ధ ప్రాతిపదికన జిల్లాలోని రైతులందరికీ వెంటనే యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని అగ్రికల్చరల్ జాయింట్ డైరెక్టర్ వారి కార్యాలయంలో ఏఓ కు భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చేవూరు.వినయ్ నారాయణ ఆధ్వర్యంలో కిసాన్ మోర్చా నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నెల్లూరు జిల్లా వ్యాప్తంగా వరినాట్లు వేసి 20 రోజులు కావస్తుందన్నారు. ఈ నేపథ్యంలో విపరీతమైన యూరియా కొరత ఉన్నందువలన రైతులు పొలం పనులు ఆపుకొని, యూరియా దుకాణాల చుట్టూ తిరుగుతూ యూరియా అంధక ఉసురుమంటూ ఇంటికి వెళ్తున్నారన్నారు. రాష్ట్రం మొత్తం మీద ఒక్క నెల్లూరు జిల్లాలోనే వరి నాట్లు వేస్తున్నారని,యూరియా అవసరం కూడా ఒక్క నెల్లూరు జిల్లాకే అధికంగా ఉందని పేర్కొన్నారు. కానీ విపరీతమైన యూరియా కొరత ఏర్పడడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు.

వరి నాట్లు వేసిన 10 రోజుల నుండి 20 రోజుల లోపు వరి పంటకు ఎరువులు వేయకపోతే వరి పంట దిగుబడి అమాంతం పడిపోయి, రైతు తీవ్రంగా నష్టపోతాడన్నారు. ఇక కౌలు రైతు పరిస్థితి అయితే ఆచమ్య గోచరంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం మొదటి పంటకు ఎంత యూరియా,రెండో పంటకు ఎంత యూరియా అవసరముంది అనే సమాచారం జిల్లా వ్యవసాయ శాఖ వద్ద ఉన్నప్పటికీ ఇటువంటి కొరత ఏర్పడటం అధికారులు నిర్లక్ష్యమే కారణంగా భావిస్తున్నామన్నారు.



చాలాచోట్ల యూరియా బ్లాక్ మార్కెట్ కు తరలిపోయి అధిక రేట్లకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. కొన్ని దుకాణాలు దుక్కి పిండి లాంటి కాంప్లెక్స్ ఎరువులు కొంటేనే యూరియా అమ్ముతామని కొర్రీలు పెట్టి రైతును దోపిడీ చేస్తూ అవసరం లేకున్నా రైతు చేత విధిలేని పరిస్థితుల్లో కాంప్లెక్స్ ఎరువులు కొనిపిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని మండిపడ్డారు. అన్నం పెట్టే రైతును దగా చేస్తున్న వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకొని వెంటనే యుద్ధ ప్రాతిపదికన జిల్లా వ్యాప్తంగా రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేసి రైతులను కాపాడాలని వారు కోరారు. గత ఐదు సంవత్సరాల నుండి ప్రభుత్వ రాయితీతో రైతులకు అందజేసే పవర్ స్ప్రేయర్లు,టార్పాలిన్ పట్టలు,వ్యవసాయ యంత్ర పరికరాలను త్వరితగతిన రైతులకు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చేవూరు. వినయ్ నారాయణ,కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేమారెడ్డి. సురేంద్రనాథ్ రెడ్డి,డ్రయినేజీ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ చల్లా.హనుమారెడ్డి,జోనల్ ఇంచార్జ్ అమర్ నాథ్ రెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు యద్రా.సాయి శ్రీనివాస్,నరేష్,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మం పాలెంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

వెంకటగిరి రూరల్ మండలం అమ్మపాలెం నందు సర్పంచ్ సంగం అధ్యక్షులు మస్తాన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి జన్మదిన వేడుకలు తెలియజేశారు. ఈ సందర్భంగా అమ్మపాలెం సర్పంచ్ మస్తాన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి బడుగు బల హీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచారని కొనియాడారు. విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి పేద విద్యార్థుల



జీవితాల్లో వెలుగులు నింపారని తెలిపారు. ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ ఫ్యామిలీ డాక్టర్ విధానం,జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటికి వైద్యం వంటి కార్యక్రమాలు ప్రవేశ పెట్టారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి జగనన్నకు చెబుదామంటే కార్యక్రమాలను ప్రవేశ పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు గ్రామ

## అల్లీపురంలో హెల్త్ అసిస్టెంట్ల నిరసన




నెల్లూరు రూరల్ మండలం అల్లీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద శనివారం నాడు హెల్త్ అసిస్టెంట్లు నిరసన ప్రదర్శన నిర్వహించారు. టెర్మినేషన్ చేసిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవడంతో పాటు కొనసాగుతున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. వీరికి సహచర ఉద్యోగులు సంఘీభావం ప్రకటించారు. బాధిత హెల్త్ అసిస్టెంట్లు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో 20 ఏళ్లుగా విధులు నిర్వర్తిస్తున్నామని తెలిపారు. తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో తమను టెర్మినేషన్ చేయడంతో ఒక్కసారిగా తమ కుటుంబాలు వీధినపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోవిడ్ కల్లోల సమయంలో ప్రాణాలకు తెగించి విధులు నిర్వర్తించామన్నారు. ఇటీవల విజయవాడలో వరదలు సంభవించినప్పుడు వారం రోజుల పాటు అక్కడే ఉండి పనిచేశామని వెల్లడించారు. ఇరవై ఏళ్లుగా విధులు నిర్వర్తిస్తున్న తమలో ఎక్కువ శాతం మంది 50 ఏళ్లకు పైబడిన వారేనని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు కె.వి.సుబ్బారావు, ఎస్.చంద్రయ్య,ఓంకారం శ్రీనివాసులు,బి.అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ నియోజకవర్గం.. అభివృద్ధికి చిరునామా

- కోటంరెడ్డి సోదరులు రూరల్ నియోజవర్గానికి వరం
- ఎల్లప్పుడూ ప్రజలతో మమేకమై ముందుకు సాగుతున్నారు
- రూరల్ అభివృద్ధికి ఎంపీ నిధుల నుంచి 1 కోటి మంజూరు
- నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వెల్లడి
- కోటంరెడ్డి సోదరులతో కలిసి పలు పనులకు శంకుస్థాపనలు

రూరల్ నియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి దూసుకు పోతున్నారని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం 24వ డివిజన్ కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డులో ఎన్సీఏపీ నిధుల కింద రూరల్ లో చేపట్టిన పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం రూరల్ పరిధిలోని వివిధ వార్డుల్లో ఎన్సీఏపీ నిధులు రూ. 4.57 కోట్లతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలకు స్థానిక నాయకులు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.



### రూరల్ లో అభివృద్ధి పరుగులు : ఎంపీ

ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఎన్సీఏపీ నిధులతో ఆయా డివిజన్లలో సిసి రోడ్లు, బి.టి రోడ్లు ఏర్పడి ప్రజల అవస్థలు తొలగిపోతాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు సాధిస్తూ అభివృద్ధిలో ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి, గిరిధర్‌రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కోటంరెడ్డి సోదరులు నిత్యం ప్రజల్లోనే ఉంటూ వారి సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర-2047 ద్వారా రాష్ట్రాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పనిచేస్తున్నారని అన్నారు.



### ఎంపీగా వేమిరెడ్డి ఉండటం అదృష్టం : ఎమ్మెల్యే

ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. రూరల్ ప్రజల ఆశీర్వాదాలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఉండటం మన అదృష్టమని అన్నారు. రూరల్ అభివృద్ధికి ఎంపీ నిధుల నుంచి 1 కోటి కేటాయించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎంపీ వేమిరెడ్డి ఎన్నికల సందర్భంగా 24వ డివిజన్‌ను దత్తత తీసుకుంటానని చెప్పారని, ఇచ్చిన మాట మేరకు అభివృద్ధిలో ఆయన భాగస్వాములు అవడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ అరవ శాంతి దంపతులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ విద్యుత్ వినియోగంపై ఎస్సీ, ఎస్టీ దృష్టి సారించాలి

- జిల్లాలో 1.25 లక్షల ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు ఉన్నారు
- వారు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందుతున్నారు
- ప్రతి సర్వీసును తనిఖీ చేసి సోలార్ విద్యుత్ పై అవగాహన కల్పించాలి
- సబ్ స్టేషన్ ల పరిధిలో సోలార్ ఏర్పాటు చేసి వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందించవచ్చు
- జిల్లాలో ఇప్పటి వరకు 5,500 మంది నమోదు చేసుకున్నారు
- విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్

'ప్రభుత్వ విజన్ 2047 కు అనుగుణంగా సోలార్ విద్యుత్ వినియోగం పెరగాలని విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ పేర్కొన్నారు. శనివారం విద్యుత్ భవన్ లోని తన ఛాంబర్ లో మీడియాతో మాట్లాడారు. ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్తి బిజిలీ యోజన పథకం కింద ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు కాలనీవాసులకు అవగాహన కల్పించాలని అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు. ఎస్సీ , ఎస్టీ కాలనీలలో 200 యూనిట్లు వినియోగిస్తున్న గృహాలను గుర్తించి వారితో మాట్లాడి సౌర విద్యుత్ ఉపయోగాలను తెలియజేయాలి తెలిపారు. సౌర విద్యుత్ తో ఆర్థిక భారం తగ్గడమే కాక మిగులు విద్యుత్ ద్వారా మరింత ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందన్నారు. కాలనీలలోని ఇళ్లపై సౌర పలకల ఏర్పాటుకు అనువుగా లేనిచోట కాలనీ సమీపంలోని ఖాళీ స్థలాలను గుర్తించి రెవెన్యూ అధికారులతో సంప్రదించి నిర్ణయం తీసుకోవాలని తెలియజేశారు. గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు.



### 1.25 లక్షల ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు

జిల్లాలో దాదాపు 1,25,000 మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందుతున్నారని వారికి సూర్యఘర్ క్రింద ఉచిత విద్యుత్ అందించాలని ప్రభుత్వం తెలిపిందన్నారు. ప్రతి సర్వీసును తనిఖీ చేసి వినియోగదారునికి సూర్యఘర్ పథకం గురించి అవగాహన కల్పించాలని ఆదేశించారు.

### సబ్ స్టేషన్ లోనూ.. సోలార్ యూనిట్ ఏర్పాటు

సబ్ స్టేషన్ లోని ఫీడర్ల పరిధిలో సర్వే నిర్వహించాలని ప్రభుత్వ ఖాళీ స్థలం ఎంత ఉందో నివేదిక సమర్పించాలని అక్కడ ఒక మెగావాట్ విద్యుత్ ను ఉత్పత్తి చేసే సోలార్ యూనిట్ ఏర్పాటు చేస్తే వ్యవసాయం ఫీడర్లకు కూడా ఉచిత విద్యుత్ ను అందించవచ్చని తెలియజేశారు. వినియోగదారుల నుండి ఆధార్, ఫోన్ నెంబర్, కరెంట్ బిల్లులతో సోలార్ పలకల రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు.

### గ్రీన్ ఎనర్జీ రాష్ట్రంగా ముందుకెళ్లాలి

రాష్ట్ర ప్రభుత్వం విజన్ 2047 నిర్దేశాలకు అనుకూలంగా గ్రీన్ ఎనర్జీ రాష్ట్రంగా ముందుకెళ్లాలని స్పష్టం చేశారు. సోలార్ పరికరాలు వాడకం పెంచుకోవాలని అప్పుడే మనం పూర్తి ఫలితాలు పొందవచ్చని అన్నారు. సోలార్ తో పని చేసే పరికరాల వలన విద్యుత్ ఆదా అవడంతో పాటు మనమే విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో దాదాపు 5,500 రిజిస్ట్రేషన్స్ జరిగాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు ఈ పథకాన్ని విరివిగా వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు.

# 2025 మార్చి ఇంటర్ పరీక్షలకు సన్నద్ధం కండి

- ఇంటర్ బోర్డు ఆర్ఐఓ డాక్టర్ ఆదూరు.శ్రీనివాసులు....

2025 వ సంవత్సరంలో ఫిబ్రవరి, మార్చి నెలల్లో జరిగే ఇంటర్మీడియెట్ ప్రాక్టికల్ మరియు థియరీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని ఇంటర్మీడియెట్ బోర్డు నెల్లూరు జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణాధికారి (ఆర్ఐఓ) డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు పిలుపునిచ్చారు.నెల్లూరులోని డి.కె.బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం జరిగిన ప్రిన్సిపాళ్ళ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ ఫిబ్రవరి 1వ తేదీన నైతిక మరియు మానవీయ విలువలు,3 వ తేదీన పర్యావరణ విద్యలపై జరగనున్న తప్పనిసరి పరీక్షలకు సంబంధించి ప్రాజెక్టు రిపోర్టులు తయారు చేసేలా విద్యార్థులకు తర్ఫీదు నివ్వాలని కోరారు.ఫిబ్రవరి 5 నుండి జరిగే ఒకేషనల్ మరియు 10 నుండి జరిగే జనరల్ ప్రాక్టికల్ పరీక్షలకు అధ్యాపకులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.మార్చి 1 వ తేదీ నుండి జరిగే థియరీ పబ్లిక్ పరీక్షలకు ప్రిన్సిపాళ్ళు తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.పరీక్షా కేంద్రాల ప్రక్రియ త్వరలో పూర్తవుతుందన్నారు.ప్రిన్సిపాళ్ళు తమ సిబ్బంది మరియు ఇతర వివరాలతో సిద్ధంగా ఉండాలని ఆర్ఐఓ పేర్కొన్నారు.అపార్ కార్డుల జారీలో జూనియర్ కళాశాలల పురోగతి సంతృప్తికరంగా లేదని, అందరు ప్రిన్సిపాళ్ళు శ్రద్ధ తీసుకొని ప్రగతి సాధించాలని శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు 2025 - 26 విద్యా సంవత్సరానికి తమ కళాశాలల అఫిలియేషన్ల రెన్యువల్,అదనపు కోర్సులు/సెక్షన్ల మంజూరు,ద్వితీయ భాష మీడియం,సొసైటీ,కళాశాల పేరు, ప్రదేశాలను మార్చుకోవడానికి 28-2-2025 లోగా ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆర్ఐఓ తెలియజేశారు.తదనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రవేశపెట్టిన సంకల్ప్ - 2025 మరియు త్వరలో ప్రారంభించనున్న మధ్యాహ్న భోజన పథకంపై సంబంధిత ప్రిన్సిపాళ్ళతో జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి కె మధుబాబు ముచ్చటిస్తూ 100 శాతం ఫలితాల సాధన దిశగా సిబ్బంది పని చేయాలని ఉద్ఘాటించారు.ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని యాజమాన్యాల క్రింద పనిచేస్తున్న జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ళు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.






# రైతుల ఆనందాన్ని చూసి ఓర్వలేకే కాకాణి విమర్శలు

- 6 కోట్ల ఇరిగేషన్ కాలువల మరమ్మతులలో 20 కోట్ల అవినీతి ఎలా సాధ్యం
- పొదలకూరు మండలాన్ని సస్యశామలం చేసిన ఘనత సోమిరెడ్డిది
- తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు

మండలంలో రైతుల ఆనందాన్ని చూసి ఓర్వలేకే మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శలు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు పేర్కొన్నారు. శనివారం మండల పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రతి ఎకరాలో పంటలు పండించాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి కంకణం కట్టుకున్నారని వెల్లడించారు. తమ నాయకుడు ప్రతి క్షణం రైతుల శ్రేయస్సును కోరుకుంటూ వారికి ఉపయోగపడే పనులు చేయిస్తున్నారని పేర్కొన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో సాగునీటి కాలువల మరమ్మతులకు రూ.6 కోట్లు మంజూరైతే సోమిరెడ్డి రూ.20 కోట్లు దోచేశారని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. వైసీపీ అడ్డా అయిన చెన్నారెడ్డిపల్లికి మీడియా మిత్రులతో కలిసి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. మండలంలోని మెట్ట ప్రాంతమైన చెన్నారెడ్డిపల్లి, నావూరుపల్లి, నావూరు, భోగసముద్రం, అమ్మవారిపాళెం తదితర గ్రామాల రైతులు గతంలో సాగునీరు పారి ఎరగరని.. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తనకున్న అనుభవంతో సోమశిల దక్షిణ కాలువ, కండలేరు ఎడమకాలువ లిఫ్ట్ తెచ్చి పొదలకూరు మండలాన్ని డెల్టాగా మార్చారని కొనియాడారు. చెన్నారెడ్డిపల్లిలో వైసీపీ నేతలు ఐదేళ్ల పాటు సాగించిన అవినీతి, అక్రమాలను వెలుగులోకి తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. నోటికొచ్చినట్టు మాట్లాడక.. విలువలతో కూడిన రాజకీయం చేయాలని వైసీపీ నేతలకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## మర్రిపాడు లో మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలు...



మండల కేంద్రమైన మర్రిపాడు లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 52వ జన్మదిన వేడుకలను మండల వైసీపీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. మండల వైసీపీ పార్టీ కార్యాలయం నందు అభిమానులు, కార్యకర్తలు కేకును కట్ చేసి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మండల వైసీపీ మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ ప్రజల మనసులో దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి తర్వాత అంతటి ప్రజభిమానాన్ని చురగొన్న నేత ఒక జగన్మోహన్ రెడ్డికే సాధ్యమైందని అన్నారు. గత ఎన్నికల్లో మూడు పార్టీలు కూటమిగా కలిసొచ్చి పోటీ చేసి గెలిచినా వైసిపి పార్టీకి 40% ఓటింగ్ వచ్చిందని తప్పుడు హామీలతో ప్రజలను మైమరచి పదవి కోసం మూడు పార్టీల కుమ్మక్కై వైసిపి పార్టీపై గెలిచాయని అన్నారు. ప్రజలకు సంక్షే పథకాలు అందజేయడంలో జగన్మోహన్ రెడ్డికి ఎవరు సాటి రారని జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు దేశంలో చాలా చోట్ల అమలు అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మర్రిపాడు మండలం వైసిపి కన్వీనర్ బొర్ర సుబ్బిరెడ్డి, ఎంపీటీసీ అజరత్ రెడ్డి, తిక్కవరం గ్రామ సర్పంచ్ బాబు, వైసిపి యువ నాయకులు చంద్ర నారాయణస్వామి, పొంగూరు సుధాకర్, గౌస్ బాషా, ఫైరుద్దీన్ వివిధ గ్రామాల వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# జిల్లా సర్వతోముఖాభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి

- కేంద్ర, రాష్ట్ర పథకాలను గ్రామాలకు చేరువయ్యేలా చేయాలి
- దిశ సమావేశాలతో అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలి
- ఎంపీగా జిల్లా ప్రజలకు న్యాయం చేయడం నా బాధ్యత
- జిల్లాలో దిశా సమావేశాన్ని నిర్వహించాలని ప్రధాని మోదీ తనతో చెప్పారు
- నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

జిల్లా సర్వతోముఖాభివృద్ధికి అధికార యంత్రాంగం మనసుపెట్టి పనిచేయాలని పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయం, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆనంద్, జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ, ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి, కావలి, ఉదయగిరి ఎమ్మెల్యేలు దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్ హాజరయ్యారు.





### ప్రజలకు న్యాయం చేయడం నా బాధ్యత

ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ పార్లమెంటు సభ్యుడిగా ప్రజలకు న్యాయం చేయడం తన బాధ్యత అని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలు అందరికీ అందాలనే అత్యున్నత లక్ష్యంతో భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈ దిశ కమిటీ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి మూడు నెలలకొకసారి ఈ కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. ఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీని కలిసి నప్పుడు.. జిల్లాలో దిశా సమావేశాన్ని నిర్వహించాలని తనతో చెప్పారన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి నిధులకు ఎటువంటి ఇబ్బంది లేదని, కేంద్ర ప్రభుత్వం నుండి తగిన సహాయ సహకారాలు అందుతాయని ఎంపీ చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను సక్రమంగా వినియోగించుకునేందకు ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలన్నారు.




### అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి : జడ్పీ చైర్ పర్సన్

జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంపై అనేక ఆరోపణలు వస్తున్నాయని, ఈ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. చింతారెడ్డిపాలెంలో అంగన్వాడి కేంద్ర నిర్మాణానికి రూ. 16 లక్షలు మంజూరు చేసిన ఎంపీ వేమిరెడ్డికి, చిల్లకూరు మండలం వరగలి గ్రామంలో రూ. 40 లక్షలతో ఓహెచ్ఆర్ ట్యాంక్ నిర్మించిన తిరుపతి ఎంపీ గురుమూర్తికి ధన్యవాదాలు తెలిపారు. చింతా రెడ్డిపాలెం లో అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని, దీనివలన సుమారు 20 గ్రామాలకు రాకపోకలు సులభతరమవుతాయని ఎంపీ వేమిరెడ్డి దృష్టికి తీసుకొచ్చారు.

### రైతులకు అర్థమయ్యేలా వివరించాలి : ఎమ్మెల్యే కాకర్ల

ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భూసార పరీక్షల ఫలితాలను రైతులకు అర్థమయ్యేలా వివరించడం లేదని, పరీక్షలు చేసిన తర్వాత భూమి లోటుపాట్లను రైతుకు వివరించాలని సూచించారు. అంగన్వాడి సాక్ష్యం పథకంపై ఎమ్మెల్యేలకు సమాచారం ఇవ్వాలని, ఎంపిక చేసిన అంగన్వాడి కేంద్రాల వివరాలను తెలపాలని ఐసిడిసిఎస్ అధికారికి సూచించారు.

### ప్రీమియం కేంద్రం చెల్లించేలా కృషి చేయాలి : కావలి ఎమ్మెల్యే

కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ తరహాలో ప్రధానమంత్రి ఫసల్ బీమాను అమలు చేయాలని, ఒక హెక్టారుకు రూ. 420 ప్రీమియం చెల్లించడం రైతుకు కష్టతరంగా ఉందని, ఈ ప్రీమియంను కూడా కేంద్ర ప్రభుత్వం చెల్లించేలా కృషి చేయాలని ఎంపీ వేమిరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా పరిషత్ సీఈవో విద్యారమ, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, డిఆర్డీఏ, డ్వామా, ఐసిడిఎస్, హౌసింగ్, ఏపీఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్లు నాగరాజుకుమారి, గంగాభవాని, సుశీల, వేణుగోపాల్, శ్రీనివాసులు, డీఈవో బాలాజీ రావు, విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్, డిప్యూటీ డిఎంహెచ్ఓ ఖాదరవల్లి తదితరులు పాల్గొన్నారు.

## బాల్యం నుంచే సామాజిక స్పృహ అవసరం...



**డి.యస్.పి శ్రీధర్...**

విద్యార్థులకు బాల్యం నుంచే సామాజిక స్పృహ, వివిధ అంశాలపై సృజనాత్మకతను కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని డి.యస్.పి శ్రీధర్ పేర్కొన్నారు. ముసునూరు రెడ్ ఫీల్డ్ పాఠశాల లో విద్యార్థుల కోసం నిర్వహించిన కిడ్స్ ఫెయిర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు సమాజం ఉన్నత విలువలతో కొనసాగాలంటే బాల్యం నుంచే విద్యార్థులకు సామాజిక అంశాల పై అవగాహన ఏర్పాటు చేయాలని సూచించారు. నేడు యువతను ప్రక్క దారి పట్టించే అంశాలు ఎన్నో ఉన్నాయని వారిలో నైతిక విలువలు ఉంటేనే మంచి సమాజం వస్తుందని అన్నారు. కేవలం పుస్తకాలకు, తరగతి గదులకు విద్యార్దులను పరిమితం చేయకుండా ఇలాంటి కార్యక్రమాలు తరచూ ఏర్పాటు చేయాలని సూచించారు. ఇలాంటి వి ఏర్పాటు చేసిన రెడ్ ఫీల్డ్ కరస్పాండెంట్ సాయి అభినవ్, అకడమిక్ హెడ్ నిహారిక ను అభినందించారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ అంశాలను ఆయన సందర్శించి వారిని ప్రశ్నిస్తూ, అభినందించారు.ప్రకృతి వాతావరణం లో చదువు అంటే ఆట అనే భావన కల్పిస్తూ విద్యార్థులకు రెడ్ ఫీల్డ్ లో విద్యను అందిస్తున్నట్లు కరస్పాండెంట్ అభినవ్ తెలిపారు.కార్యక్రమం లో ఉపాధ్యాయులు,పిల్లల తల్లి తండ్రులు పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా డి.యస్.పి శ్రీధర్ ను రెడ్ ఫీల్డ్ అకడమిక్ హెడ్ నిహారిక ఉపాధ్యాయులతో కలిసి అభినందించారు.

## అనుకూల సమయాలలో సరుకులు పంపిణీ చేయాలి.

తహశీల్దార్.



దుత్తలూరు మండలం లోని పదిహేడు పంచాయతీల పరిధిలోని రేషన్ డీలర్లకు శనివారం తహశీల్దార్ వై.నాగరాజు మండలంలోని డీలర్లకు,మరియు ఎంపీడీవో కార్యాలయ సిబ్బందితో కలిసి సమావేశం నిర్వహించారు ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి నెలా రేషన్ సరుకులు సక్రమంగా అనుకూల సమయానికి పంపిణీ చేయాలని,ఎక్కడ కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలిగించకుండా చూడాలని అన్నారు.రానున్న పండుగ సీజన్ లో ఎవరు కూడా నిర్లక్ష్య వైఖరి వహించకూడదని హెచ్చరించారు.అంతేకాకుండా ముందు జాగ్రత్తగా ఉదయాన్నే

6 లేదా 7గంటల నుంచే పంపిణీ కార్యక్రమం చేపట్టాలని అన్నారు.ప్రతి నెలా ఒకటవ తేది నుంచి పన్నెండవ తేదీ లోపు సరుకులు పంపిణీ పూర్తి చేయాలని అన్నారు.ఇలా చేయడం వలన పండుగ రోజుల్లో ప్రతి ఒక్కరు సంతోషంగా ఉంటారని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల డీలర్లు, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు,,



మండల కేంద్రమైన కలిగిరిలో ఫర్టిలైజర్స్ షాపుల్లో ఎరువులు ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు మించి అధిక ధరలకు విక్రయించినట్లయితే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారి సురేష్ బాబు తెలిపారు. శనివారం కలిగిరి, వింజమూరు లోని మన గ్రోమోర్ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఏవో రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యూరియా, మరియు కాంప్లెక్స్ ఫర్టిలైజర్స్ ఎమ్మార్పీ ధరలకు మాత్రమే ఎరువులు అమ్మాలని డీలర్లకు సూచించారు. ప్రతి రైతుకు అందుబాటులో ఎరువులు ధరలు షాపులోని నిలువలు ఎరువులు పట్టికలో సూచించాలని అయన కోరారు. దుకాణదారులు యూరియా కృత్రిమ కొరత సృష్టించినట్లయితే చర్యలు తీసుకుంటామన్నారు. ఎరువుల విక్రయాల్లో అవకతవకలకు పాల్పడినట్లయితే దుకాణదారుల లైసెన్స్ సైతం రద్దు చేస్తామని అయన హెచ్చరించారు. యూరియా ఒక రైతుకు గరిష్టంగా 10 బస్తాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. దుకాణదారులు ఎరువుల విక్రయాలను పిఓఎస్ యంత్రాల్లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. రికార్డులు సైతం ఎప్పటికప్పుడు భద్ర పరుచుకోవాలని సూచించారు.

# ఘనంగా వైయస్ జగన్ జన్మదినోత్సవ వేడుకలు

**సింహపురి టుడే(వింజమూరు)డిసెంబర్ 21:**

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినోత్సవమును పురస్కరించుకొని వింజమూరులో నడిమూరు యూత్ ఆధ్వర్యంలో శనివారం నాడు ఘనంగా వైయస్ జగన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరైన వైసీపీ సీనియర్ నేత,జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరితో కలిసి పనిచేస్తామని తెలియజేశారు. రైతులు,విద్యార్థులు,సామాన్య ప్రజలు ఇలా అన్నీ వర్గాల అభివృద్ధి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పాలనలోనే సాధ్యపడ్డాయని బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు.రాష్ట్ర రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే పేరు మన జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు.ఓటమి పట్ల అసంతృప్తి చెందకుండా పార్టీ ఉన్నతి కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని గణపం బాలకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో మరలా తిరిగి



ప్రభుత్వాన్ని స్థాపించేది తథ్యమని బాలకృష్ణారెడ్డి వైసీపీ శ్రేణుల్లో భరోసా నింపారు.అనంతరం నాయకులందరు కలిసి భారీ బాణాసంచా మోతల నడుమ కేట్ కట్ చేసి ప్రజలు కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మాజీ మండల కన్వీనర్ మద్దూరి లక్ష్మీప్రసాద్ రెడ్డి,నేతలు అంకినపల్లి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నల అభ్యున్నతికి కృషి చేయండి-ఎమ్మెల్యే కాకర్ల

- **రైతన్నల పొలం నుండి 1467 శాంపిల్స్ సేకరించారు..ఒక్క నివేదిక కూడా అందలేదు....**
- **రైతన్నల పట్ల అధికారులకు చిత్తశుద్ధి లేదు..నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు....**
- **జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్....**



**సింహపురి టుడే(నెల్లూరు)డిసెంబర్ 21:**

మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో రైతులు ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని,రైతన్నల అభ్యున్నతికి అధికారులు కృషి చేయాలని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ అన్నారు.శనివారం నెల్లూరులోని జడ్పీ సమావేశం హాలులో జరిగిన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ మీటింగ్ కు దిశా ఛైర్మన్,పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ సమావేశానికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరయ్యారు.ఈ నేపథ్యంలో వేమిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా 67 రకాల పథకాలకు సుమారు 100 కోట్లు నిధులు మంజూరయ్యాయని,ఇంకా నిధులు మంజూరు అవుతాయని,వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన అవశ్యకత అధికారులు మరియు ప్రజా ప్రతినిధులపైన ఉందన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీని కలిసినప్పుడు డిడి సిఎంసి సమావేశం ఏర్పాటు చేయమని తెలిపారన్నారు.అవగాహన కోసం ఒక టీంను ఏర్పాటు చేసుకొని గుజరాత్ లోని సి ఆర్ పాటిల్ నియోజకవర్గాన్ని ఎంచుకోవాలని సూచించారన్నారు.కనుక సమావేశం నిర్వహించుకున్నాం, అయిపోయింది,అనే భావన లేకుండా రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం నిధులను ఉపయోగించుకొని జిల్లాను అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో ప్రధానంగా రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని,అగ్రికల్చర్ మరియు హార్టికల్చర్ అధికారులు రైతుల పొలాల నుండి సేకరించిన 1467 మట్టి నమూనా రిపోర్టులు ఇంతవరకు అందలేదన్నారు. కలిగిరి మండలంలో పర్యటించిన తాను స్వయంగా రైతులతో మాట్లాడానని తెలిపారు. అధికారులు నిర్లక్ష్య ధోరణి వీడి చిత్తశుద్ధితో రైతన్నల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు.ముందుగా సమావేశానికి వచ్చిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ,జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్,ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి,కావలి ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి,ఇతర ప్రజా ప్రతినిధులకు,అధికారులకు

# రైతు పక్షపాతిగా ఉదయగిరి ఎమ్మెల్యే “కాకర్ల”

**టీడీపీ నేత చల్లా.వెంకటేశ్వర్లు కితాబు....**

**సింహపురి టుడే(వింజమూరు)డిసెంబర్ 21:**

నెల్లూరు జిల్లాలో మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గం పరిధిలోని రైతుల అభ్యున్నతి కోసం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి,వింజమూరు మండల టీడీపీ సీనియర్ నాయకులు చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ కితాబునిచ్చారు.ఈ సందర్భంగా చల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉదయగిరి అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం పరమావధిగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తీవ్రంగా కృషి చేస్తున్నారని కొనియాడారు.ఇందులో భాగంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఇటీవల జరిగిన బడ్జెట్ సమావేశాల్లో అన్నీ వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అసెంబ్లీ వేదికగా తన గళం వినిపించిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు.ముఖ్యంగా సాగు తాగునీటి గురించి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నేరుగా మంత్రులతో సంప్రదింపులు జరిపారన్నారు.అదే విధంగా తాజాగా రాళ్లపాడు ప్రాజెక్ట్ గేట్లు విషయంలో రైతులకు న్యాయం చేసే దిశగా రాత్రింబవళ్లు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాటుపడిన వైనం అజరామరమన్నారు.ఇదే కోవలో



మొన్న జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో సమర్ధవంతమైన నేతలను అధ్యక్షులుగా, ఉపాధ్యక్షులుగా,టిసి మెంబర్లను ఎన్నుకోవడంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చూపిన చొరవ ప్రశంసనీయం అని పేర్కొన్నారు.ఇదిలా ఉండగా సోమశిల జలాలు మెట్ట ప్రాంతానికి అవసరం అనే ఏకైక లక్ష్యంతో నిన్న జరిగిన సోమశిల ప్రాజెక్టు ఎన్నికలో ఉదయగిరి నియోజకవర్గంలోని జలదంకి మండలానికి చెందిన టీడీపీ కన్వీనర్ పులుగుంట మధుమోహన్ రెడ్డిని ఉపాధ్యక్షునిగా ఎన్నుకోవడంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చూపిన ప్రత్యేక శ్రద్ధ మరువరానిదని చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ అన్నారు.

# రెవెన్యూ సదస్సులోనే రైతుల సమస్యలు పరిష్కారం

**తాసిల్దార్ సుబ్బయ్య**





**సింహపురి టుడే(మనుబోలు) డిసెంబర్ 21:**

రెవిన్యూ సదస్సులోనే అప్పటికప్పుడే రైతుల సమస్యలను పరిష్కరిస్తామని తాసిల్దార్ సుబ్బయ్య తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అక్కంపేట గ్రామ సచివాలయంలో శనివారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వచ్చిన అర్జీలను ఆన్లైన్లో చేసి సమస్యను పరిష్కరిస్తామన్నారు. రీ సర్వే లో జరిగిన అవకతవకలను సరి చేస్తామన్నారు. ఈ సందర్భంగా 23 అర్జీలు వచ్చినట్లు ఆయన తెలిపారు. వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ శ్రీనివాసరావు వీఆర్వో మురళీధర్ సచివాలయ సర్వేయర్ వెంకమ్మ డిజిటల్ అసిస్టెంట్ అయేషా టిడిపి నాయకులు వేణుగోపాల్ రెడ్డి అమిర్ భాష ఆంజనేయులు రామ్మోహన్ రెడ్డి మాజీ సర్పంచ్ నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా తయారీదారుడు అరెస్ట్...

**సింహపురి టుడే(కావలి)డిసెంబర్ 21:**

బోగోలు మండలం చెంచు లక్ష్మీపురం గ్రామంలో నాటు సారాను తయారు చేస్తున్న ఎల్లాకి యోహానును అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 10 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు కావలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్సై ఎం.దేవిక తెలిపారు.ఎస్సై దేవిక వివరాల మేరకు బోగోలు మండలం కప్పరాళ్లతిప్పకు చెందిన ఎల్లాకి యోహాను అనే వ్యక్తి మండలంలోని చెంచులక్ష్మి పురంలో అక్రమంగా నాటు సారా తయారు చేస్తున్నట్లు తమకు అందిన సమాచారం మేరకు ఆ గ్రామానికి వెళ్లి సదరు యోహాను ను అదుపులోకి తీసుకొని అతని వద్ద ఉన్న 10 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నామని,అలాగే నాటు సారా తయారీకి ఉపయోగించే 200 లీటర్ల బెల్లపు ఊటను తయారీ ప్రదేశంలోనే నిర్వీర్యం చేశామని తెలిపారు.ఈ మేరకు యోహాను పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ దాడులలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు.

**సింహపురి టుడే.( దుత్తలూరు) డిసెంబర్ 21.**



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల వైసిపి అద్యక్షులు దొంతిరెడ్డి.

వాసుదేవ రెడ్డి ఆధ్వర్యంలో దుత్తలూరు లోని జే.ఎస్.ఆర్ పాండేషన్ లో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లలో ప్రజల మనిషిగా నిలిచాడని నాయకులకు గుర్తు చేశారు.రానున్న ఐదేళ్లలో ఆయనే మళ్ళీ ముఖ్యమంత్రిగా అధికారం చేపడతారని వ్యక్తం చేశారు.ఇందులో భాగంగా కేకులు కట్ చేసి వైసీపీ నాయకులకు పంచిపెట్టారు.

ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## యోగ మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది



**యస్ ఐ శివరాకేష్**

**సింహపురి టుడే(మనుబోలు) డిసెంబర్ 21:**

విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని యోగ తగ్గిస్తుందని ఎస్ఐ ఎం శివరాకేష్ అన్నారు.

యోగ సనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారి సౌజన్యంతో శనివారం మండల కేంద్రమైన మనుబోలు లోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవ కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని యోగ ధ్యానం వల్ల విద్యార్థులకు కలిగే ప్రయోజనాల ను గూర్చి అవగాహన కల్పించారు. యోగ సాధన చేయటం వల్ల ఆరోగ్య సమస్యలు దూరం అవుతాయన్నారు. ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు. చదువుపై మనసున్న కేంద్రీకరించవచ్చన్నారు. అనంతరం యోగ ట్రైనర్ చెలికం కోటేశ్వర్ రెడ్డి విద్యార్థులకు యోగాసనాలు, ధ్యానం ఎలా చేయాలో పలు సూచనలు సలహాలు అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి అధ్యక్షులు బండికట్టు రవీంద్ర పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు కే డేవిడ్, వసంత కుమారి పీడీలు ప్రమీల రాణి సరిత సైన్స్ ఉపాధ్యాయులు రాధయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ లో వేడుకగా ఫ్రీ క్రిస్మస్ సంబరాలు




**సింహపురి టుడే(కార్పొరేషన్)డిసెంబర్ 21:**

నెల్లూరు నగరపాలక సంస్థలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను మేయర్ స్రవంతి,కమిషనర్ సూర్య తేజల సహకారంతో శనివారం నాడు అత్యంత వేడుకగా నిర్వహించారు.ఈ వేడుకలకు అదనపు కమిషనర్ నందన్ హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. కార్యాలయ ప్రాంగణంలో దేదీప్యమైన విద్యుత్ కాంతుల నడుమ క్రీస్తు జననానికి సంబంధించిన ముఖ్య ఘట్టాలను వివరిస్తూ సంగీత వాయిద్యాల నడుమ క్రీస్తు గానమును కార్యాలయ సిబ్బంది ఆలపించారు. అనంతరం ఆనందోత్సాహాల నడుమ భారీ కేక్ కట్ చేసి సిబ్బందికి పంచిపెట్టారు. నగరపాలక సంస్థ సిబ్బందికి,నగర ప్రజలకు క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలను అదనపు కమిషనర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రిజిస్ట్రార్ హరి వర్మ, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, నగరపాలక సంస్థ ఉద్యాన శాఖాధికారి ప్రదీప్ కుమార్,సబ్ రిజస్ట్రారు విజయరాణి,అన్ని విభాగాల అధికారులు,పాస్టర్లు నోవాహు,ఏబ్రజ సిబ్బంది పాల్గొన్నారు.


## పేదలకు చేయూత ఇవ్వడమే శ్రీ సాయి ట్రస్ట్ ధ్యేయం..

**సింహపురి టుడే (కావలి) డిసెంబర్ 21:**



అవసరతలో ఉన్న పేదవారికి తగువిధంగా సహాయం అందించడమే తమ ట్రస్టు ధ్యేయం అని శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు పొన్నగంటి మాధవి అన్నారు. కావలి పట్టణం లోని 1 వ వార్డ్ మద్దురుపాడు లో మాజీ కౌన్సిలర్ పులి రజిని, ఏఎంసి మాజీ డైరెక్టర్ పులి చక్రపాణి ల ఆధ్వర్యంలో శ్రీ సాయి ట్రస్ట్ చేయూతతో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పులి చక్రపాణి మాట్లాడుతూ నిరంతరం పేద ప్రజలకు సహాయపడుతున్న శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ వారి సేవలు ఆదర్శమని అన్నారు. మహిళల జీవన పరిస్థితులను మెరుగుపరిచేందుకు సేవ చేస్తున్న ట్రస్ట్ సేవలు మరింత విస్తరించి మహిళలకు మేలు చేకూరాలని చక్రపాణి, మాజీ కౌన్సిలర్ పులి రజిని అన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షురాలు పొన్నగంటి మాధవి మాట్లాడుతూ చిడిపోతూ కృష్ణకుమారి జ్ఞాపకార్థం ప్రవాస భారతీయులైన పెనికిల శెట్టి రామకృష్ణ ఆయన సతీమణి అనిత కొత్తపల్లి చెందిన కిరణ్ కవిత అలాగే చిడిపోతు పాపయ్య (రిటైర్డ్ హెడ్ మాస్టర్ ) చేయూతతో ఈ దుప్పట్లు అందజేస్తున్నామని వివరించారు. కావలి పట్టణం పరిస ప్రాంతాలలో పేదలకు ఎటువంటి అవసరతలు ఉన్న తమ ట్రస్ట్ దృష్టికి తీసుకొస్తే వారికి సహాయం చేస్తామని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో మద్దురుపాడు యూత్ అక్కిలి గుంట రమేష్ డేనియల్ భాస్కర్ ఐజాక్ సిద్దు చార్లీ సురేంద్ర బాలకృష్ణ యోహాను ట్రస్టు నిర్వాహకులు అలహరి పద్మావతి సునీత గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేను సోలోగా వచ్చి నాలుగేళ్లు అవుతోంది.. : రామ్‌చరణ్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. రామ్ చరణ శంకర్ దిల్ రాజు కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నేడు అమెరికాలోని టెక్సాస్‌లో నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఫస్ట్ టైం ఒక ఇండియన్ సినిమాను అందులో ఒక తెలుగు సినిమాను ఇండియాలో కాకుండా వేరే దేశంలో నిర్వహిస్తున్నారు. అయితే ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో భాగంగా.. ఇప్పటికే నటుడు రామ్ చరణ్‌తో పాటు నిర్మాత దిల్ రాజు, దర్శకుడు శంకర్‌లు డల్లస్‌లో ల్యాండ్ అయ్యారు. రామ్ చరణ్ అమెరికాకు చేరుకోగానే మెగా అభిమానులు నుంచి ఆయనకు ఘన స్వాగతం లభించింది. అయితే ప్రీ రిలీజ్ వేడుకకు ముందు ప్రెస్ మీట్ నిర్వహించగా.. ఇందులో రామ్ చరణ్ మాట్లాడుతూ.. తన సినిమా సోలోగా వచ్చి నాలుగు ఏండ్లు అవుతుందని తెలిపాడు. "నేను సోలోగా వచ్చి నాలుగు ఏండ్లు అవుతుంది. చివరిగా నా బ్రదర్ తారక్‌తో కలిసి ఆర్‌ఆర్‌ఆర్ సినిమా చేశాను. ఇప్పుడు వస్తున్న గేమ్ ఛేంజర్ సినిమా కోసం చాలా కష్టపడ్డాం. ఈ సినిమాతో మిమ్మల్ని అస్సలు నిరాశపరచము. అది మనందరికీ అద్భుతమైన సంక్రాంతి అవుతుందంటూ" రామ్ చరణ్ చెప్పుకోచ్చాడు.



# న్యాయ పోరాటంలో అనుమప పరమేశ్వర్

మలయాళ అగ్ర నటుడు సురేశ్‌గోపి, అనుపమ పరమేశ్వరన్ ముఖ్య పాత్రల్లో రూపొందిన చిత్రం 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ'(జె.ఎస్.కె). యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రానికి ప్రవీణ్ నారాయణన్ దర్శకుడు. జె.ఫణీంద్రకుమార్ నిర్మాత. ఉత్కంఠకు గురిచేసే కోర్ట్ డ్రామాగా ఈ సినిమా రూపొందిందని, జానకి అనే స్త్రీ తనకు జరిగిన అన్యాయాన్ని కోర్టు ద్వారా ఎలా ఎదుర్కొన్నది అనేదే ఈ సినిమా ప్రధాన ఇతివృత్తమని, కేసు వాదించే లాయర్‌గా సురేశ్‌గోపీ నటించారని, ఫిబ్రవరిలో సినిమాను విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు. బైజు సంతోష్, మాధవ్ సురేశ్‌గోపి, దివ్య పిళ్లయి, అస్కర్ అలీ తదితరులు ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: రెనదివ్, సంగీతం: గిరీష్ నారాయణన్, జిబ్రాన్, నిర్మాణం: కాస్మోస్ ఎంటర్టైన్మెంట్స్.



# నేను చాలా రఫ్ - ఐశ్వర్యశర్మ

'మా నాన్న స్టేజ్ ఆర్టిస్ట్. ఆ ప్రభావం నాపై తెలియకుండానే పడింది. అందుకే కెరీర్ పరంగా వేరే ఆప్షనే పెట్టుకోలేదు. సెకండ్ ఇంటర్ అవ్వగానే జమ్ము నుంచి ముంబై వచ్చి యాక్టింగ్ కోర్స్‌లో చేరిపోయాను. కోర్స్ అవ్వగానే ఆడిషన్స్ ఇవ్వడం మొదలుపెట్టా. కొన్ని యాడ్స్‌లో నటించా. హీరోయిన్‌గా 'డ్రింకర్ సాయి' నా తొలి సినిమా' అని తెలిపింది ఐశ్వర్యశర్మ. 'డ్రింకర్ సాయి' సినిమా ద్వారా ఆమె కథానాయికగా పరిచయం అవుతున్నది. ధర్మ హీరోగా కిరణ్ తిరుమలశెట్టి దర్శకత్వంలో బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ నెల 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లో విలేకరులతో ముచ్చటించింది ఐశ్వర్యశర్మ . 'ఇది అద్భుతమైన ప్రేమకథ. ఇందులో నా పాత్ర పేరు బాగీ. మెడికల్ స్టూడెంట్‌ని. చాలా బలమైన పాత్ర. చూడ్డానికి ఇన్నోసెంట్‌గా కనిపిస్తా. కానీ రఫ్ అండ్ టఫ్‌గా ఉంటా. రెగ్యులర్ హీరోయిన్లకు భిన్నమైన పాత్ర అనమాట. ఛాలెంజ్‌గా తీసుకొని చేశా.' అని తెలిపింది ఐశ్వర్య శర్మ. డ్రింకర్ సాయిగా ధర్మ చాలా బాగా నటించారని, సాంకేతికంగా అన్ని విధాలుగా సినిమా బావుంటుందని, అర్జున్‌రెడ్డికీ డ్రింకర్‌సాయికీ పోలిక లేదని, అర్జున్ క్లాసీ డ్రింకర్ అయితే.. సాయి మ్యాసీ డ్రింకర్ అని చెప్పింది ఐశ్వర్యశర్మ.



# ఒబామాకు నచ్చిన భారతీయ సినిమా అదే..?

అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటాడు అన్న విషయం తెలిసిందే. అమెరికా అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన అనంతరం ప్రజలతో మమేకం అవ్వడానికి సోషల్ మీడియాలో గడుపుతుంటాడు. అయితే ఒబామా అప్పుడప్పుడు తన ఇష్టాలను నెటిజన్లతో పంచుకుంటాడు. ఈ క్రమంలోనే 2024 ఇయర్ ముగుస్తున్న నేపథ్యంలో తనకి ఈ ఏడాది నచ్చిన కొన్ని సినిమాలను ఎక్స్ వేదికగా పోస్ట్ చేశాడు. ఇందులో ఒక భారతీయ చిత్రం ఉండడం కూడా విశేషం. ఇంతకీ ఆ సినిమా పేరు. ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్. భారతీయ దర్శకురాలు పాయల్ కపాడియా  దర్శకత్వంలో వచ్చిన తాజా చిత్రం 'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్'. ముంబయి నర్సింగ్ హోమ్‌లో పనిచేసే కేరళకు చెందిన ఇద్దరు నర్సుల కథ ఆధారంగా వచ్చిన ఈ చిత్రం ఇప్పటికే పలు అంతర్జాతీయ అవార్డులను గెలుచుకున్న విషయం తెలిసిందే. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో సత్తాచాటిన ఈ చిత్రం రీసెంట్‌గా 82వ గోల్డెన్ గ్లోబ్స్ పురస్కారాలకు నామినేట్ అయ్యింది. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం చూసిన అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా సినిమాపై ప్రశంసలు కురిపించాడు. అంతేగాకుండా.. తనకు 2024లో నచ్చిన సినిమాలలో 'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్' చిత్రం మొదటి స్థానంలో ఉంటుందని తెలిపాడు.